# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01   సంచిక : 240,   ఎడిటర్: మార్పు సాయి కుమార్   పేజిలు : 08,   వెల రూ. 5రూ/  ఆదివారం -29 - డిసెంబర్ - 2024

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు


సంప్రదించండి: 9398 15 6948


## ముగిసిన మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు...
# పాడె మోసిన రాహుల్ గాంధీ



- ఢిల్లీలోని నిగంబోధ్ ఘాట్ లో ముగిసిన అంత్యక్రియలు
- సిక్కు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు
- అంత్యక్రియలకు హాజరైన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని

## ఆయన వల్లే పౌర అణు ఒప్పందం సాధ్యమైంది..
### మన్మోహన్‌సింగ్ మృతిపట్ల జో బైడెన్ సంతాపం




2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు

ఆయన వ్యూహాత్మక దృక్పథం లేకుంటే భారత్ - అమెరికా మధ్య అపూర్వమైన సహకారం సాధ్యమయ్యేదే కాదు

నేషనల్‌డెస్క్:మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్

# చరిత్రకెక్కిన పార్కర్ సోలార్ ప్రోబ్



### సూర్యుడి 'కరోనా'ను తాకింది...
### అంతా సవ్యంగా ఉందంటూ సందేశం

న్యూయార్క్: అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' స్పేస్‌క్రాఫ్ట్ చరిత్ర సృష్టించింది. నాసా ప్రయోగించిన 'పార్కర్ సోలార్ ప్రోబ్' సూర్యుడికి అత్యంత సమీపానికి చేరుకుంది. ఈ విషయాన్ని నాసా శుక్రవారం ధ్రువీకరించింది. 2018లో ప్రయోగించిన ఈ అంతరిక్ష నౌక కొద్దిరోజుల క్రితమే భగభగ మండే సూర్యుడి ఉపరితలం నుంచి 3.8 మిలియన్ మైళ్ల(6.1 మిలియన్ కిలోమీటర్లు) దూరానికి విజయవంతంగా చేరుకుంది.

## మా పథకాలకు భయపడే
# బీజేపీ అడ్డుకుంటోంది



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై విచారణకు లెఫ్టినెంట్ గవర్నర్ విచారణకు ఆదేశించడంపై ఆ పార్టీ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. నిరాధారమైన విచారణతో తమ పార్టీ 'మహిళా సమ్మాన్ యోజన'ను బలహీనపరచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తమ తమ పార్టీ పథలకు చూసి బీజేపీ భయపడుతోందని, వాటిని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను అడ్డుపెట్టుకుందని శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. 'మహిళా యోజన పథకం' కింద మహిళలకు రూ.2,100 చొప్పున నెలవారీ ఆర్థిక సాయం, 'సంజీవని యోజన' పథకం కింద 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్య చికిత్సను 'ఆప్' ప్రకటించింది. తాము ప్రకటించిన రెండు పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుండటం,

# మాపై పెట్టింది తప్పుడు కేసు



- నా తల్లి మీద ఒట్టేసి చెబుతున్నా.. ఏ తప్పు చేయలేదు: పేర్ని నాని
- గత ఐదు నెలలు ఏం చేశారు?
- ఎల్లో మీడియా, అధికార పార్టీ నాపై కక్ష కట్టాయి
- విచారణ కంటే సోషల్ మీడియాలో రచ్చే ఎక్కువగా నడిచింది
- అందుకే ఇంతకాలం మీడియా ముందుకు రాలేకపోయా
- వైఎస్ జగన్ కంటే నేనే వాళ్ల మొదటి టార్గెట్
- ఏదో ఒక రకంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నాలు

గుంటూరు, : రేషన్ బియ్యం మాయం కేసులో తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని మాజీ మంత్రి పేర్ని నాని ఖండించారు. ఈ విషయంలో అధికారుల దర్యాప్తు కంటే సోషల్ మీడియాలో రచ్చ ఎక్కువైందని, పోలీసుల విచారణ పూర్తి కాకముందే ఉద్దేశపూర్వకంగా తనను దొంగగా ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారాయన. శనివారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. "అద్దె కోసమే గోడౌన్ కట్టుకున్నాం. మిగతా 2లో..

# 11 సీట్లు వచ్చినా అహంకారం తగ్గలేదు...
## తోలు తీసి కూర్చోబెడతాం

- అభిమానులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం... కారణమిదే!
- వైసీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడ్డ ఎంపీడీవో జవహర్ బాబు
- రిమ్స్ ఆసుపత్రిలో జవహర్ బాబును పరామర్శించిన పవన్ కల్యాణ్
- ఎంపీడీవోపై జరిగిన దాడిని ప్రభుత్వంపై జరిగిన దాడిగానే చూస్తామన్న పవన్
- మిమ్మల్ని ఎలా కంట్రోల్ చేయాలో ప్రభుత్వానికి తెలుసని వ్యాఖ్య
- సీజ్ వెళితే కానీ పరిస్థితి కంట్రోల్ కాలేదన్న పవన్



అమరావతి: వైసీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడి కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించారు. దాడి గురించి బాధితుడిని, ఆయన కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'నేనున్నా... మీరు ధైర్యంగా ఉండండి' అని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వైసీపీపై నిప్పులు చెరిగారు. అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ఎంపీడీవో అంటే మండలానికి కలెక్టర్ లాంటి అధికారి అని చెప్పారు. మిగతా 2లో..

# తెలుగు నేల పులకిస్తోంది

- రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయం
- భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది
- నూతన అసెంబ్లీ క్యాలెండర్‌ను తన నివాసంలో శనివారం సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు
- ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వాములైన తెలుగు ప్రముఖులను స్మరించేలా క్యాలెండర్ రూపొందించినట్లు తెలిపారు



అమరావతి: రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రముఖుల చిత్రాలు, చరిత్రను తెలిపేలా వినూత్నంగా అసెంబ్లీ క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుందని.. దీంతో ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వాములైన తెలుగు ప్రముఖులను స్మరించేలా క్యాలెండర్ రూపొందించినట్లు తెలిపారు. 2025 సంవత్సరానికి రూపొందించిన నూతన అసెంబ్లీ క్యాలెండర్‌ను తన నివాసంలో శనివారం సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. గోబ్యాక్ సైమన్ అంటూ తెగువ చూపిన ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు రాజ్యాంగ రచనలో భాగస్వామి కావడం మిగతా 2లో..

## సంక్రాంతి ప్రయాణికులకు ఆర్టీసీ అదిరిపోయే న్యూస్..!



- హైదరాబాద్ నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాలకు తెలంగాణ ఆర్టీసీ బస్సులు
- పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో జీరో టికెట్ కొనసాగింపు
- సంక్రాంతికి 2,400 బస్సులు నడుపుతున్న ఏపీఎస్ ఆర్టీసీ

# డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు...
# అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు



- ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసగాళ్ల బెదిరింపులు
- పలువురి నుంచి కోట్ల రూపాయలు వసూలు
- సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందన్న డీజీపీ
- ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి

అమరావతి,: ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట... డిజిటల్ అరెస్ట్. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు పలువురు వ్యక్తులను బెదిరించి కోట్లు కొల్లగొడుతున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్,అరెస్ట్,అనేదే,లేదని,అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. మిగతా 2లో..

## హైడ్రా వల్ల కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారు



- హైడ్రాకు ఇప్పటి వరకు 5,800 ఫిర్యాదులు వచ్చాయన్న ఏవీ రంగనాథ్
- హైడ్రా ఇప్పటి వరకు 200 ఎకరాల భూమిని కాపాడిందని వెల్లడి
- సాంకేతిక పరిజ్ఞానంతో చెరువుల సరిహద్దులు, బఫర్ జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్, : హైడ్రా చర్యల వల్ల ప్రజల్లో అక్రమ నిర్మాణాలపై అవగాహన పెరిగిందని, ఇప్పుడు కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. మిగతా 2లో..

# ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక పరిణామం

- ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు
- అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు
- అధికారుల నుంచి అనుమతి పొందిన తర్వాతనే కేటీఆర్‌పైన ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ తెలిపింది




**కేబినెట్ నిర్ణయం, ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే చెల్లింపులు చేయాలని అధికారులపై కేటీఆర్ ఒత్తిడి చేశారని.. అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు.**

హైదరాబాద్, : ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులోని వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఏసీబీ అందజేసింది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక శాఖ రికార్డ్స్, హెచ్ఎండీఏ చెల్లింపుల వివరాలు, హెచ్ఎండీఏ చేసుకున్న ఒప్పంద పత్రాలతో పాటు ఎఫ్ఐఆర్‌ను ఈడీకీ ఏసీబీ అందజేసింది. అలాగే ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కౌంటర్‌లో కీలక అంశాలను ఏసీబీ ప్రస్తావించింది. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగించడంతో పాటు నేరపూరిత దుష్ప్రవర్తనకు కేటీఆర్ పాల్పడ్డారని కౌంటర్లో ఏసీబీ పేర్కొంది. కేబినెట్ నిర్ణయం, ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే చెల్లింపులు చేయాలని అధికారులపై కేటీఆర్ ఒత్తిడి చేశారని.. అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు. దీని వలన హెచ్ఎండీఏకు రూ.8 కోట్లు అదనపు భారం పడిందని... అసంబద్ధమైన కారణాలు చూపి కేసును కొట్టివేయాలని అడగడం దర్యాప్తును మిగతా 2లో..

## మెస్ చార్జీలు విడుదల చేయడంలో
# రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం



- బిల్లులు విడుదల చేయాలి... హరీష్‌రావు షాకింగ్ కామెంట్స్
- ముఖ్యమంత్రి రేవంత్ మాటలు కోటలు దాటుతున్నావి.. చేతలు గడప దాటడం లేదు
- విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను రేవంత్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్

సిద్దిపేట జిల్లా: మెస్ చార్జీలు విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 నెలల మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ మాటలు కోటలు దాటుతున్నావి.. చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలకే దిక్కు లేదు..మెస్ చార్జీలు ఇంకా ఎందుకు పెంచడంలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను మిగతా 2లో..

### ముగిసిన మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు...

# పాడె మోసిన రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగంబోధ్ ఘాట్ లో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలను పూర్తి చేశారు. సిక్కు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలను నిర్వహించారు. మన్మోహన్ సింగ్ పాడెను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోశారు. అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్కడ్, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, త్రివిధ దళాల అధిపతులు హాజరయ్యారు. పలువురు విదేశీ ప్రముఖులు కూడా అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వీరిలో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ వాంగ్ చుక్ కూడా ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ మొన్న రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. పదేళ్ల పాటు ప్రధానిగా దేశానికి సేవలందించిన మన్మోహన్... ఆర్బీఐ గవర్నర్ గా, పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు.

## ఆయన వల్లే పౌర అణు ఒప్పందం సాధ్యమైంది..

మొదటి పేజీ తరువాయి

నేషనల్ డెస్క్: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన 'నిజమైన రాజనీతిజ్ఞుడు', 'గొప్ప ప్రజా సేవకుడు' అంటూ కొనియాడారు. 'మన్మోహన్ సింగ్ ఓ గొప్ప రాజనీతిజ్ఞుడు. అద్భుతమైన ప్రజా సేవకుడు. ఆయన వ్యూహాత్మక దృక్పథం లేకుంటే భారత్ - అమెరికా మధ్య అపూర్వమైన సహకారం సాధ్యమయ్యేదే కాదు. చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందం నుంచి ఇండో - పసిఫిక్ భాగస్వాముల కోసం క్వాడ్‌ను ప్రారంభించడం వరకూ ఆయన కృషి మరవలేనిది' అంటూ పేర్కొన్నారు. జో బైడెన్, జిల్ బైడెన్.. మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం-అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడింది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

## చరిత్రకెక్కిన పార్కర్ సోలార్ ప్రోబ్

మొదటి పేజీ తరువాయి


ఈ విషయాన్ని నాసా శుక్రవారం ధ్రువీకరించింది. 2018లో ప్రయోగించిన ఈ అంతరిక్ష నౌక కొద్దిరోజుల క్రితమే భగభగ మండే సూర్యుడి ఉపరితలం నుంచి 3.8 మిలియన్ మైళ్ల(6.1 మిలియన్ కిలోమీటర్లు) దూరానికి విజయవంతంగా చేరుకుంది. సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనా గుండా ప్రయాణించింది. ఎలాంటి ముప్పు లేకుండా సురక్షింగా ఉంది. చరిత్రలో ఇప్పటిదాకా లోకబాంధవుడికి ఇంత సమీపానికి వెళ్లి, సురక్షితంగా ఉన్న అంతరిక్ష నౌక మరొకటి లేదు. అంతా సవ్యంగా ఉన్నట్లు పార్కర్ సోలార్ ప్రోబ్ నుంచి గురువారం రాత్రి నాసాకు సందేశం అందింది. పార్కర్ రాబోయే కొన్ని రోజులపాటు అత్యధిక ఉష్ణోగ్రతలో చక్కర్లు కొట్టనుంది. దాంతో అక్కడి నుంచి సంకేతాలు ఆగిపోతాయి. సురక్షిత ప్రాంతానికి తిరిగివచ్చిన తర్వాత మళ్లీ సంకేతాలు అందుతాయి. మానవులు ఇప్పటిదాకా నిర్మించిన అంతరిక్ష నౌకల్లో ఇదే అత్యంత వేగవంతమైంది కావడం గమనార్హం. గంటకు 6.90 లక్షల కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. 2,500 డిగ్రీల సెల్సియస్ ఫారెన్‌హీట్(1,370 డిగ్రీల సెల్సియస్) ఉష్ణోగ్రతను సైతం తట్టుకొనేలా పటిష్టమైన హీట్ షీల్డ్‌ను పార్కర్‌పై అమర్చారు. సూర్యుడి నుంచి అత్యధిక ఉష్ణోగ్రత జనించడానికి కారణం ఏమిటన్నది మరింత బాగా అర్థం చేసుకోవడానికి ఈ అంతరిక్ష నౌకను ప్రయోగించారు. ఇదిలా ఉండగా, పార్కర్ సోలార్ ప్రోబ్ వచ్చే ఏడాది సెప్టెంబర్ వరకూ సూర్యుడి చుట్టూ కక్ష్యలో పరిభ్రమించనుంది.

## హైడ్రా వల్ల కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్, :** హైడ్రా చర్యల వల్ల ప్రజల్లో అక్రమ నిర్మాణాలపై అవగాహన పెరిగిందని, ఇప్పుడు కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తలు తీసుకుంటున్నారని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఈరోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... హైడ్రాకు ఇప్పటి వరకు 5,800 ఫిర్యాదులు వచ్చాయన్నారు. మున్సిపాలిటీలలో అనధికార లేదా అక్రమ నిర్మాణాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. హైడ్రా ఇప్పటివరకు 200 ఎకరాల భూమిని కాపాడినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 చెరువులను, 12 పార్కులను కాపాడిందని తెలిపారు. చెరువులకు సంబంధించి 2000 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు చిత్రాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి పారదర్శకంగా, శాస్త్రీయంగా ముందుకు వెళుతున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో చెరువులకు సరిహద్దులు, బఫర్ జోన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైడ్రాకు డాప్లర్ రాడార్‌ను సమకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. డాప్లర్ రాడార్ ఉంచే కచ్చితమైన వివరాలను సేకరించగలుగుతామన్నారు. హైడ్రా భూముల సంరక్షణతో పాటు సమర్థవంతంగా వరద నివారణ చర్యలు చేపడుతుందన్నారు.

## మా పథకాలకు భయపడే బీజేపీ అడ్డుకుంటోంది



మొదటి పేజీ తరువాయి

'మహిళా యోజన పథకం' కింద మహిళలకు రూ.2,100 చొప్పున నెలవారీ ఆర్థిక సాయం, 'సంజీవని యోజన' పథకం కింద 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్య చికిత్సను 'ఆప్' ప్రకటించింది. తాము ప్రకటించిన రెండు పథకాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుండటం, లక్షలాది మంది ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకాలను ఆప్ విజయవంతం చేసినట్లయితే బీజేపీకి అనేక నియోజకవర్గాల్లో గట్టిదెబ్బ తగులుతుందని, చాలాచోట్ల డిపాజిట్లు కూడా కోల్పోతుందని ఆ పార్టీనేతలే తనతో చెబుతున్నారని తెలిపారు. ఆప్ చేసిన రిజిస్ట్రేషన్ క్యాంపులు విజయవంతం కావడంతో బీజేపీ బెదిరింపు ఎత్తుగడలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. క్యాంపులను చెల్లాచెదురు చేసేందుకు దుండగులను, పోలీసులను ఉసిగొలుపుతోందని అన్నారు.

రాజకీయ దురుద్దేశాలతోనే..

బీజేపీ రాజకీయ కారణాలతోనే ఆప్ పథకాలపై నకిలీ విచారణకు ఆదేశించినట్టు ఆయన చెప్పారు. "ఏమి ఇన్వెస్టిగేషన్ చేస్తారు? మేము కేవలం ఎన్నికల వాగ్దానం చేశాం. మేము గెలిస్తే ఆ పథకాలను అమలు చేస్తాం. కేవలం మేము చేసింది అంతే" అని అన్నారు. బీజేపీ తమ చర్యల ద్వారా ఆ పార్టీ అధికారంలోకి వస్తే మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన, మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు సేవలు, ఉచిత విద్యుత్, నీళ్లు, మొహల్లా క్లినిక్‌లను నిలిపివేస్తారనే స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని ఆయన విమర్శించారు.

జైలుకు వెళ్లేందుకు వెనుకాడను

ఆప్ పథకాలను అడ్డుకునేందుకు కాంగ్రెస్‌ను బీజేపీ అడ్డుపెట్టుకుంటోందని, ఆప్‌ను అడ్డుకోవాలని రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని కేజ్రీవాల్ ఆరోపించారు. "ప్రజల కోసం మళ్లీ జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాను. ఈ దేశం వారి పూర్వీకుల ఆస్తి కాదు. ఓట్ల కోసం బహిరంగంగా డబ్బులు పంచుతున్న వ్యక్తిని వాళు ఎందుకు ఆపడం లేదు" అని కేజ్రీవాల్ సూటిగా బీజేపీని ప్రశ్నించారు.

## సంక్రాంతి ప్రయాణికులకు ఆర్టీసీ అదిరిపోయే న్యూస్..!

మొదటి పేజీ తరువాయి

**అమరావతి,:** ఈసారి సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఏపీకి రావాలనుకునే వారి రద్దీని తట్టుకునేందుకు వీలుగా ఎప్పటిలాగే స్పెషల్ బస్సుల్ని నడపాలని నిర్ణయించింది. ఈసారి సంక్రాంతి సీజన్ లో ఏకంగా 2400 ప్రత్యేక బస్సుల్ని నడపనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. అలాగే వీటిలో ప్రత్యేక ఛార్జీలపైనా స్పష్టత ఇచ్చేశారు. హైదరాబాద్ నుంచి ఏపీకి సంక్రాంతి సీజన్ లో ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు వీలుగా ఈసారి 2400 ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. వీటిలో హైదరాబాద్ నుంచి విజయవాడ, తిరుపతి, వైజాగ్ తో పాటు ఏపీలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలకు ప్రత్యేక సర్వీసుల్ని కేటాయించారు. వీటి లక్ష్యం సంక్రాంతికి హైదరాబాద్ నుంచి స్వస్థలాలకు రావాలనుకునే వారికి వెసులుబాటు ఇవ్వడమే. ఈ ప్రత్యేక బస్సులు జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ పేర్కొంది అలాగే ఈసారి ఆర్టీసీ స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీల భారం కూడా ఉండబోదని ఏపీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. గతంలో పండుగల సందర్భంగా నడిపే ప్రత్యేక బస్సుల్లో ప్రత్యేక ఛార్జీల మోత ఉండేది. కానీ కొంతకాలంగా ఆర్టీసీ ఇలా పండుగల రద్దీని అడ్డుపెట్టుకుని అదనపు ఛార్జీలు వసూలు చేసే విధానానికి చెక్ పెట్టింది. ఈసారి కూడా సంక్రాంతికి అదనపు ఛార్జీలు లేకుండానే రెగ్యులర్ బస్సుల తరహాలోనే ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు.

# ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి




అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు. దీని వలన హెచ్ఎండీఏకు రూ.8 కోట్లు అదనపు భారం పడిందని... అసంబద్ధమైన కారణాలు చూపి కేసును కొట్టివేయాలని అడగడం దర్యాప్తును అడ్డుకోవడమే అని వెల్లడించింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ఏసీబీ కౌంటర్‌లో పేర్కొంది. అధికారుల నుంచి అనుమతి పొందిన తర్వాతనే కేటీఆర్‌పైన ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ తెలిపింది. రాజకీయ కక్షతోనో, అధికారులపై ఒత్తిళ్లతోనూ కేసు నమోదు చేశామనడం సరైనది కాదని వెల్లడించింది. మున్సిపల్ శాఖ ఒప్పందాలు కుదుర్చుకున్నప్పుడు బిజినెస్ రూల్స్‌ను ఉల్లంఘించారని తెలిపింది. ఎఫ్ఈఓకు చెల్లింపులు జరపాలని స్వయంగా కేటీఆర్ వెల్లడించినట్లు తానే చెప్పారని.. ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ఆలస్యం అయినందున కేసు కొట్టివేయాలని కోరడం సరైంది కాదని ఏసీబీ తెలిపింది. తీవ్రమైన అభియోగాలు ఉన్నప్పుడు ప్రాథమిక విచారణ లేకుండానే కేసు నమోదు చేయవచ్చన్న సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయన్న కౌంటర్‌లో ఏసీబీ పేర్కొంది. మరోవైపు ఈకేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 7 విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది. అలాగే ఈ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా ఉన్న హెచ్ఎమ్ డీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి కూడా ఈడీ నోటీసులు పంపింది. వారిని జనవరి 2,3 తేదీల్లో తమ ముందుకు విచారణకు హాజరుకావాల్సింది ఈడీ నోటీసుల్లో తెలిపింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై నిన్న(శుక్రవారం) హైకోర్టులో విచారణకు రాగా.. డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని ఏసీబీ పిటిషన్ వేయగా.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# మెస్ చార్జీలు విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలకే దిక్కు లేదు..మెస్ చార్జీలు ఇంకా ఎందుకు పెంచడంలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను రేవంత్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలో విలువ లేదన్నారు. ముఖ్యమంత్రి మాటలు ఉత్తుత్తి మాటలని.. అమలు కావడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట నాసర్‌పురాలోని రెసిడెన్షియల్ బ్రిడ్జ్ పాఠశాలలో ఇవాళ(శనివారం) విద్యార్థులకు హరీశ్‌రావు దుప్పట్లు పంపిణీ చేశారు. పవనసుత యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఉన్న యూత్ , ఎన్. జి.ఓలు ఏదో ఒక స్కూల్‌ను దత్తత తీసుకుని సేవా చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ వరకు రేవంత్ ప్రభుత్వం మెస్ ఛార్జీలు ఇవ్వాలని కోరారు. కాస్మొటిక్ చార్జీలు రూ. 200కు పెంచాలని డిమాండ్ చేశారు. పీఎం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌కు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన..రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని అబద్ధాలే చెబుతున్నారు..1వ తేదీన జీతాలు రావడం లేదు..10వ తేదీన మాత్రమే వస్తున్నాయని అన్నారు. ఉద్యోగులను సెస్పెండ్ చేయడం కాదు..ముఖ్యమంత్రినే సెస్పెండ్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలపై రివ్యూ చేసుకోవాలని హరీశ్‌రావు హితవు పలికారు. అంతకుముందు.. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో వేద భవన్‌లో జరిగిన శ్రీ గోదాదేవి కళ్యాణం, శ్రీ సుదర్శన యాగంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. వికాస్ తరంగిణికి ప్రభుత్వం తరుపున ఎకరం స్థలం ఇచ్చి బిల్డింగ్ నిర్మించింది ఒక సిద్దిపేటలోనే అని తెలిపారు. నిధులు కేటాయించాలంటే రాష్ట్రంలో అధికారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో లేకపోవడంతో కొంత ఇబ్బంది అవుతుందన్నారు. త్వరలోనే సిద్దిపేట కోమటి చెరువు వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రూ. 10 కోట్లతో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మిస్తామని హరీశ్‌రావు తెలిపారు.

# మాపై పెట్టింది తప్పుడు కేసు

మొదటి పేజీ తరువాయి




శనివారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. "అద్దె కోసమే గోడౌన్ కట్టుకున్నాం. తప్పుడు పనులు చేయడానికి కాదు. సివిల్ సప్లై అధికారులు నా భార్య జయసుధకు చెందిన గోడౌన్‌లో స్టాక్ ఉంచారు. మా గోడౌన్‌లో బియ్యం తగ్గిందని అధికారులు చెప్పారు. టెక్నికల్‌గా మా తప్పు లేకపోయినా.. నైతికంగా బాధ్యత తీసుకుంటామని చెప్పాం. అధికారులు 3,800 బస్తాలు తగ్గాయని చెబితే.. నగదు చెల్లించాం. అయినా సరే మాపై కక్షగట్టి కేసు నమోదు చేశారు. ఈ కేసులో విచారణ పూర్తి కాలేదని పోలీసులే చెబుతున్నారు. ఏదీ తేలకముందే నేనే దొంగనంటూ కూటమి నేతలు కొద్దిరోజులుగా నాపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు" అని అన్నారాయన. అయినా కూడా ఈ వ్యవహారంలో డిపార్ట్‌మెంట్ విచారణ కంటే సోషల్ మీడియా రచ్చ ఎక్కువైంది. మాపై ఎల్లో మీడియా, ఐటీడీపీ తప్పుడు రాతలు రాస్తోంది. కూటమి అనుకూల నేతలు, విశ్లేషకులు ఈ తప్పుడు ప్రచారంలో భాగం అయ్యారు. నేను పారిపోయానంటూ ప్రచారాలు చేశారు. నేనెక్కడికి పారిపోలేదు. 15వ తేదీ నుంచి మూడు రోజులపాటు బందరులోనే ఉన్నా. కేవలం లాయర్ల సూచన మేరకే ఇంతకాలం మీడియా ముందుకు రాలేదు. నాపై ప్రతీకారం తీర్చుకోవాలని నా ఇంట్లో ఆడవాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. గోడౌన్ మేనేజర్‌ను అరెస్ట్ చేసి.. ఆయన ద్వారా నా పేరు చేర్చడానికి ప్లాన్ చేశారు. గోడౌన్‌ను పగలగొట్టి సరుకును తీసుకెళ్లారు. ఓ సీఐ ఈ స్వామికార్యాన్ని దగ్గరుండి జరిపించారు. ఇలా ఏదో ఒక రకంగా నన్ను, నా భార్యను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. కొన్ని యూట్యూబ్ చానెల్స్‌లో నా భార్య గురించి దారుణమైన కామెంట్స్ పెట్టారు. ఇప్పటికే చాలామంది స్టేషన్‌కు తీసుకెళ్లి కొడుతున్నారు. రాజకీయ కక్ష ఉంటే నాపై తీర్చుకోండి. నా ఇంట్లో ఆడవాళ్లతో ఏం పని?".. .. సామాన్య ప్రజలు ఆలోచించాలి. నేను మూడుసార్లు ఎమ్మెల్యేగా చేశా. ప్రభుత్వం రూల్స్ ఏంటో నాకు తెలుసు. నేను మంత్రిగా చేసినప్పుడు.. ఇదే డీజీపీ నా శాఖలో పని చేశారు. ఆయనకు నేనేంటో తెలుసు. నా తల్లి మీద ఒట్టేసి చెబుతున్నా.. ఎలాంటి తప్పు చేయలేదు. నేను, నా భార్య ఎలాంటి అవినీతికి పాల్పడలేదు. తప్పుడు మార్గంలో సంపాదించాలనే ఆలోచన ఏనాడూ నాకు లేదు. కేవలం నన్ను, నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తప్పు చేసి ఉంటే ఈ ఐదు నెలలు ఏం చేశారు?. నా మీద అధికార పార్టీ, ఎల్లో మీడియా కక్ష కట్టాయి. వైఎస్ జగన్ కంటే నేనే వాళ్ల మొదటి టార్గెట్. అందుకే నన్ను తప్పుడు కేసులో ఇరికించాలని చూస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననం చేయాలనుకుంటున్నారు. త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయి. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకు వెళ్తే రకరకాల కుట్రలు చేశారు. పీపీలను మారుస్తూ అడ్డంకులు సృష్టించారు. జనవరి 2వ తేదీలోగా నన్ను, నా కుమారుడిని అరెస్ట్ చేయాలని చూస్తున్నారని తెలిసింది. ఇంకోవైపు.. నా దగ్గర రూ.5 వేల కోట్లు ఉన్నాయని టీడీపీ పత్రికల్లో అసత్య ప్రచారం చేస్తున్నారు. నా దగ్గరే అంత డబ్బు ఉంటే సీజ్ చేస్కోండి. 3 శాతం లంచాలు తీసుకునేవాళ్లు కూడా నాపై ఆరోపణలు చేస్తున్నారు. మంత్రిగా ఉంటూ తన శాఖలోని ఉద్యోగుల బదిలీలకు లంచాలు తీసుకున్నవాళు కూడా నాపై ఆరోపణలు చేస్తున్నారు. ఈ నెల 30న బెయిల్ తీర్పు ఉన్నందున అన్ని విషయాల గురించి మాట్లాడలేకపోతున్నా" అని పేర్ని నాని అన్నారు.

# 11 సీట్లు వచ్చినా అహంకారం తగ్గలేదు...

మొదటి పేజీ తరువాయి



అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ఎంపీడీవో అంటే మండలానికి కలెక్టర్ లాంటి అధికారి అని చెప్పారు. జవహర్ బాబును దారుణంగా కొట్టారని... ఆయనపై దాడి చేసిన సుదర్శన్ రెడ్డి గతంలో కూడా పలువురు అధికారులపై దాడి చేశాడని తెలిపారు. ఇంకా వైసీపీ రాజ్యం నడుస్తోందని అనుకుంటున్నారని... 11 సీట్లు వచ్చినా వీళ్లకు ఇంకా అహంకారం తగ్గలేదని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోపై జరిగిన దాడిని ప్రభుత్వంపై జరిగిన దాడిగానే చూస్తామని చెప్పారు. సీఐ వెళితే గానీ పరిస్థితి కంట్రోల్ కాలేదని చెప్పారు. అహంకారంతో దాడి చేస్తే తోలు తీసి కూర్చోబెడతామని హెచ్చరించారు. మిమ్మల్ని ఎలా కంట్రోల్ చేయాలో కూటమి ప్రభుత్వానికి తెలుసని... చేసి చూపిస్తామని హెచ్చరించారు. జవహర్ బాబును చంపుతామని బెదిరించారని... ఇలాంటి నాయకులు ఎన్నికల్లో పాల్గొనాలి అంటే భయపడే పరిస్థితి రావాలని పవన్ అన్నారు. మండల స్థాయి అధికారిని కులం పేరుతో దూషించడం పరిపాటి అయిందని మండిపడ్డారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. పులివెందుల ప్రాంతంలో ఒక రైతు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని... దీనిపై విచారణ జరుగుతోందని తెలిపారు.

అభిమానులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం... కారణమిదే!

కడప పర్యటనలో ఎంపీడీఓ జవహర్‌బాబును పరామర్శించి మీడియాతో మాట్లాడుతుండగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. ఆయన సీరియస్‌గా మాట్లాడుతున్న సమయంలో అక్కడే ఉన్న కొందరు అభిమానులు "ఓజీ... ఓజీ..." అంటూ నినాదాలు చేశారు. దాంతో పవన్ "ఏంటయ్యా మీరు... ఎప్పుడు ఏ స్లోగన్ ఇవ్వాలో మీకు తెలియదు... పక్కకు రండి" అని అసహనం వ్యక్తం చేశారు. కాగా, యువ దర్శకుడు సుజీత్ డైరెక్షన్‌లో పవన్ నటిస్తున్న 'ఓజీ' సినిమా వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది. ఇక డిప్యూటీ సీఎం గత కొన్ని రోజులుగా గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆయన శుక్రవారం నాడు వైసీపీ నేతల దాడిలో గాయపడి కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీఓ జవహర్‌బాబును ఇవాళ పరామర్శించారు.

## తెలుగు నేల పులకిస్తోంది



మొదటి పేజీ తరువాయి

గోబ్యాక్ సైమన్ అంటూ తెగువ చూపిన ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు రాజ్యాంగ రచనలో భాగస్వామి కావడం గర్వకారణమని అన్నారు. రాజ్యాంగంలోని స్థానిక సంస్థలు, గవర్నర్ విచక్షణ అధికారాలు వంటి అంశాల రూపకల్పనలో సహాయ సహకారాలు టంగుటూరి ప్రకాశం పంతులు అందించారని చెప్పారు. బోగరాజు పట్టాభి సీతారామయ్య రాజ్యాంగ సభా సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా సేవలు అందించారని అన్నారు. దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ జాతీయ భాష, న్యాయవ్యవస్థ, స్వాతంత్ర్యం, మానవ అక్రమ రవాణాపై చేసిన కీలక సూచనలకు రాజ్యాంగ సభ ఆమోదం తెలిపిందని చెప్పారు. జాతీయ భాష గురించి మోటూరి సత్యనారాయణ, అధికార వికేంద్రీకరణ, అత్యవసర అధికారాలు రెండు సభలు ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుపై ఎన్జీ రంగా సూచనలు చేశారన్నారు. వీరితో పాటు వీసీ కేశవరావు, అల్లాడి కృష్ణస్వామి, మొసలికంటి తిరుమలరావు, కళా వెంకట్రావులు తమ వంతు సేవలు అందించారని గుర్తుచేశారు. ఇలాంటి వారి చిత్రపటాలతో అసెంబ్లీ క్యాలెండర్‌ను రూపొందించి ఆవిష్కరించడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు తో పాటు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ హాజరయ్యారు.

తెలుగు నేల పులకిస్తోంది: సీఎం చంద్రబాబు

ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వహణపై సీఎం చంద్రబాబు ట్విట్టర్ (ఎక్స్)లో ట్వీట్ చేశారు. విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణమని చెప్పారు. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టారని అన్నారు. ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోందని చెప్పారు. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయమన్నారు. ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగుభాషాభిమానులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మహా సభలు విజయవంతం అవ్వాలని కోరుకుంటూ నిర్వాహకులకు సీఎం చద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు... అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు

మొదటి పేజీ తరువాయి



ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనేదే లేదని, అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని అన్నారు. ఈ ఏడాది సైబర్ క్రైమ్ కు సంబంధించి 916 కేసులు నమోదు చేశామని డీజీపీ వెల్లడించారు. 2024లో సైబర్ నేరాల ద్వారా మోసగాళ్లు రూ.1,229 కోట్లు తస్కరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టడంపై ఇప్పటిదాకా 572 కేసులు నమోదు చేశామని, ఆయా కేసుల్లో నిందితులపై రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్ తెరుస్తామని చెప్పారు. మార్చి 31 నాటికి కమాండ్ కంట్రోల్ కార్యాలయంతో 1 లక్ష సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తామని చెప్పారు. ఇప్పటికే 25 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈగల్' వ్యవస్థ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ప్రజల్లోకి బలంగా వెళుతోందని అన్నారు. గంజాయి కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని గిరిజనులకు చెబుతున్నామని డీజీపీ వెల్లడించారు. ఇక, దేశంలో తొలిసారిగా ఏపీలోనే 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా పోలీసులు 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ప్రారంభించారని వివరించారు. నేరాల నమోదు నుంచి కేసు విచారణ వరకు 'స్మార్ట్ పోలీస్ ఏఐ' సాంకేతికత సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. విజయవాడలో ట్రాఫిక్, ప్రజా రద్దీ నియంత్రణకు ఏఐ సాంకేతికత ఓ అస్త్రంలా ఉపయోగపడుతుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ చొరబడడం పట్ల విచారణ జరుపుతున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. భూ కబ్జాలు, ఇసుక అక్రమ తవ్వకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పీడీ యాక్ట్ కేసులు పెడతామని స్పష్టం చేశారు.

# రాజకీయ సేవ కన్నా సామాజిక సేవే మిన్న

శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ,శివకృష్ణ




నార్పల, డిసెంబర్ 28 (జనం రిపోర్టర్): మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మించబడిన సమావేశపు మందిరాన్ని ట్రస్ట్ ఛైర్మన్ బొందలవాడ శివకృష్ణ చౌదరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది ట్రస్ట్ ఛైర్మన్ కి ఘన స్వాగతం పలికారు. హాస్పిటల్స్ సూపర్వైజర్ అక్కులప్ప, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సానియా, చామలూరు గ్రామ సర్పంచ్, సామాజిక సేవకుడైన నాగభూషణం తదితరులు ట్రస్ట్ ఛైర్మన్ శివ కృష్ణ చౌదరి చేస్తున్న సేవలను కొనియాడారు. ట్రస్ట్ ఛైర్మన్ శివ కృష్ణ చౌదరి మాట్లాడుతూ తాను చేస్తున్న సేవలకు అండదండలుగా నిలిచిన ప్రవీణ్, బొందలవాడ యూత్ వారికి, సేవలలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తో పాటు అభినందనలు తెలిపారు. తాను అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ ఇక్కడ సేవలు చేస్తున్నాను. కరోనా సమయములో దాదాపుగా 200 ఇళ్లకు వెళ్లి భోజనాలను అందజేయడం, ప్రతినెల నార్పల ప్రభుత్వ ఆసుపత్రి మరియు బి పప్పూరు గ్రామంలోని ఆసుపత్రుల యందు చెకప్ కు వస్తున్న నిండు గర్భిణీలకు భోజన సదుపాయం కల్పించడం, నవోదయ, రెసిడెన్షియల్ ప్రవేశ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వడం వంటి సేవలను యువకులు ముందుండి చేస్తున్న వారి సేవలను కొనియాడారు. తమకి రాజకీయ సేవ కన్నా సామాజిక సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉందని, రాబోయే జూన్ నెల చివరికంతా నార్పల లో ఒక స్కిల్ హబ్ ను నిర్మించి, నిరుద్యోగ యువకులకు అవసరమగు కోచింగులు ఉచితంగా ఇప్పించి, భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. తాము చేస్తున్న సేవలకు అనుగుణంగా ఇంకొంతమంది తమ సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకొస్తుండడం హర్షనీయమని తెలియజేశారు. శివ కృష్ణ చౌదరి చేస్తున్న సేవలకు అనుగుణంగా ఆసుపత్రి సిబ్బంది శాలువాతో సత్కరించారు. నార్పలలో ట్రస్టు సేవలను ముందుండి నడిపిస్తున్న కొండిశెట్టి ప్రవీణ్ ను ఆస్పత్రి సిబ్బంది శాలవాతో సత్కరించారు. ఈ సమావేశానికి పలు గ్రామాల యువకులు, ట్రస్టు సేవకులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పిజియోతెరఫి,జీవశాస్త్రం, హెల్త్ సూపర్వైజర్ పోస్టులు ఖాళీలు...!!

### మోమిన్ పేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల(బాలికల)పాఠశాల

### ప్రిన్సిపల్ ఉషా కిరణ్.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మోమిన్ పెట్ డిసెంబర్ 28( జనం రిపోర్టర్): ప్రస్తుతం వికారాబాద్ మున్సిపల్ బురుగుపల్లి సమీపంలో కొనసాగుతున్న మోమిన్ పేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల(బాలికల) పాఠశాల/కళాశాలలో ఇంగ్లీషు మీడియంలో బోధించుటకు పిజియోతెరఫి,జీవశాస్త్రం మరియు హెల్త్ సూపర్వైజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి కావున ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ఉషా కిరణ్ తెలిపారు. అలాగే 5 వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు మరియు 6 వ తరగతి నుండి 9 వ తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 7995010632 ఫోన్ చెయగలరు.

## విద్యుత్ ఎస్ఈ సంపత్ కుమార్ ని కలిసిన నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు)



నార్పల /డిసెంబర్ 28(జనం రిపోర్టర్): మండల కేంద్రంలోని కీర్తిశేషులు ఆకుల జయసింహా కళాకారుల కాలనీ, ఇందిరమ్మ కాలనీ, సిపిఐ కాలనీలకు విద్యుత్ లైన్లు మరియు పోల్స్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం కాలనీ వాసులు ఆకుల బాబు అన్న ,కి తెలపడంతో వెంటనే స్పందించి అనంతపురం విద్యుత్ ఎస్ఈ సంపత్ కుమార్ ని ,మరియు రఘు ,ని కలిసి వెంటనే ఆయా కాలనీలలోని సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది.ఆయన వెంట గాండ్ల సంఘం అధ్యక్షులు గాండ్ల రాము ,నార్పల మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ సాలేహా గారు ఉన్నారు.

## కంటిచూపుకోల్పోయినవారికి అండగా ఎమ్మెల్యే ఉగ్ర

40మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక



(కనిగిరి డిసెంబర్ 28 జనంరి పోర్టర్ ): కంటి చూపు కోల్పోయిన వారికి అండగా ఉండేందుకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. జనసీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్తానిక అమరావతి గ్రౌండ్స్ లో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. 100 మంది వృద్దులు పాల్గొనగా శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుతూజ పాటిల్ కంటి వైద్య పరీక్షలు చేశారు. గత నెల నవంబర్ 21 న కంటి వైద్య శిబిరం జరుగగా కంటి ఆపరేషన్లు చేయించుకున్నవారికీ శంకర కంటి ఆసుపత్రి పారా మెడికల్ సిబ్బంది బి.పి, షుగర్, కంటి పరీక్షలు చేశారు. కంటి పరీక్షలుకు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, చుక్కల మందులు పంపిణీ చేశారు. కాగా శనివారం 40 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కాగా వీరిని 29 అనగా ఆదివారం అమరావతి గ్రౌండ్స్ నుంచి ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో పెద కాకాని శంకర కంటి ఆసుపత్రికి తరలి వెళ్లనున్నారు. కంటి ఆపరేషన్ల అనంతరం వీరందరు 31వ తేదీ తిరిగి కనిగిరి రానున్నారు. ఈ వైద్య శిబిరంలో శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు ఫిబ్రవరి 1వ తేదీ లోపు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 28 (జనం రిపోర్టర్): 2025-26 సంవత్సర 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు గాను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు 100 రూపాయలు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. మీ సేవలో దరఖాస్తు చేసుకునేందుకు సాధ్యం కానీ ఎడల స్థానికంగా ఉండే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునే క్రమంలో కులము, ఆదాయము, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నంబర్ ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్కు నివాళులర్పించిన మొయినాబాద్ కాంగ్రెస్ నాయకులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మొయినాబాద్ డిసెంబర్ 28 (జనం రిపోర్టర్): భారత మాజీ ప్రధాని,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భారతదేశ ఆర్థిక చరిత్రను కీలక మలుపు తిప్పి, ఎన్నో సంస్కరణలకు ఆధ్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చాలా బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరుతున్నామని.. మొయినాబాద్ కాంగ్రెస్ నాయకులు అన్నారు.. ఈ సందర్భంగా మొయినాబాద్ చౌరస్తాలో ఆయన చిత్రపత్రానికి పూలమాలలు వేసిన నివాళులర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్,టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్,టిపిసిసి నాయకులు వసంతం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిలి మనెయ్య,మండల నాయకులు మహేందర్ రెడ్డి,గౌరీ సతీష్ షాబాద్ దర్శన్ డి మహేందర్ రెడ్డి,ఎస్ వసంతం, ఎం రవీందర్ రెడ్డి, కే సంజీవరెడ్డి, సర్దార్నగర్ విచ్ ఛైర్మన్ జంగయ్య,డి కృష్ణారెడ్డి,ఎం వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్,రాజు కేబుల్,హనుమంతు యాదవ్,కే గణేష్, కే యాదయ్య,మాజీ ఎంపీటీసీలు ఆంజనేయులు గౌడ్,ఆర్ మల్లేష్ గౌడ్,మహేందర్ రెడ్డి,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలకృష్ణారెడ్డి,పి శ్రీనివాసరెడ్డి, బాబన్న,సత్యనారాయణ, కే రమేష్,కాంగ్రెస్ నాయకులు షాపూర్ ఆర్ రాజు గౌడ్,బి చంద్ర రెడ్డి,బి వెంకటరెడ్డి,ఎం కృష్ణారెడ్డి,సుధాకర్ గౌడ్ కృష్ణ,అప్పోజిగూడ నరసింహ,కోల్కతా ప్రభాకర్ రెడ్డి,జి నర్సింగరావు,రాములు,చిన్న మంగళారం శ్రీకాంత్ రెడ్డి,బిక్షపతి తలారి మత్స్యకారుల ప్రెసిడెంట్,బాలరాజు వెంకటాపూర్,విట్టల్ వీరన్నపేట్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలి..!!

### టి ఎస్ యు టి ఎఫ్ నవాబుపేట మండల అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్య దర్శి పరమేశ్వర్ డిమాండ్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ డిసెంబర్ 28 (జనం రిపోర్టర్): గత 18 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరవదిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వెంటనే సమ్మె విరమింప చేయాలనీ నవాబుపేట టి ఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు సమ్మె లో ఉండడం వల్ల పేద విద్యార్థుల చదువులకు ఇబ్బంది కలుగుతుందని, అదేవిదంగా ఎం ఆర్ సి నిర్వహణ కుంటు పడిందని వాపోయారు. వారి ప్రధాన సమస్యలైన... టైం స్కెలు...రెగ్యులరైజే షన్, వంటి సమస్యలపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని సమ్మె విరమింప జేయాలనీ కోరారు...

## ధనుర్ మాసం సంధర్14వ పాశురం

రేపల్లె డిసెంబర్ 28 జనం రిపోర్టర్: ధనుర్మాసన సందర్భంగా స్థానిక ఉప్పూడి రోడ్లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు తెలియజేశారు తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా శ్లోకం చెబుతూ

**ఉజ్గళ్ పుళైక్కడై త్తోట్టత్తు వావియుళ్**
**శెజ్గళు నీర్ వాయ్ నెగిళ్ న్దు అమ్బల్ వాయ్ కూమ్బినకాణ్**
**శెజ్గల్ పొడిక్కూఱై వెణ్బల్ తవత్తవర్**
**తజ్గళ్ తిరుక్కోయిల్ శజ్గిడువాన్ పోగిన్దార్**
**ఎజ్గళై మున్నమ్ ఎళుప్పువాన్ వాయ్ పేశుమ్**
**నజ్గాయ్! ఎళున్దిరాయ్ నాణాదాయ్ నావుడైయాయ్!**
**శజ్గొడు శక్కర మేన్దుమ్ తడక్కైయన్**
**పజ్గయక్కణ్ణానై ప్పాడేలో రెమ్బావాయ్.**

భావం:- ఏమె సఖీ! ఇదేమి? ముందుగ మమ్ములను లేపుదునంటివికదా! ఇంతవరకును పండుకొనే వున్నావేమి? లే! లెమ్ము! తెల్లవారిపోయినది. చూడు. మీ పెరటిలోని ఎర్రకలువలు విచ్చుకున్నవి. నీలోత్పలాలు ముకుళించినవి. కాషాయంబరులైన మునులు. యోగులు తెల్లని పలువరుసలు కలిగిన వారందరూ దేవాలయాలలో భగవదారాధన నిమిత్తమై కోవెల తలుపులు తీయటానికి 'కుంచెకోలను' తాళపు చెవులను తీసికొని వెళ్ళుచున్నారు. ఇవన్నీ ప్రాతః కాలమగు సూచనలేకదా! నీవు చేసిన వాగ్దానమును మరచితివా? నీకేమి? నీవు పూర్ణురాలవుకదా! సరే! ఇకనైన లేచిరమ్ము. వాగ్దానమును మరచిన సిగ్గులేని దానా? లేవవమ్మా అనగా 'నన్నేల నిందింతురు? నేనేమి చేయవలె?బీ ననగా శ్రీ శంఖచక్రములచే విరాజిల్లుచున్న విశాల సుందర భుజములు గలవానిని, పంక జాక్షుని ఆ శ్రీకృష్ణుని గుణగణములను మధురమైన స్వరమున కీర్తించవలెను. మేమును నీతో కలిసి పాడెదము. ఇట్లు గోష్ఠిగా సంకీర్తనము చేసిన మన వ్రతము ఫలించగలదు. కావున వెంటనే మేలుకొనుమమ్మా' అని గోదాదేవి యీ (పాశురంలో) తొమ్మిదవ గోపికను లేపిచున్నది.

అవతారిక:-

ఎవరికిష్టమైన రీతిగా వారు శ్రీరాముని, శ్రీకృష్ణుని గుణగణాలను కీర్తించారు గోపికలు. తన నేత్ర సౌందర్యానికే అబ్బురపడి శ్రీకృష్ణుడే తన వద్దకు రాగలడని తలచిన సౌందర్యవతియైన గోపికను మేల్కొలిపారు క్రిందటి (పాశురంలో) ఇప్పుడు ఊరినంతటిని ఒకే త్రాటిపై నడిపించగలిగే సమర్థత కలిగిన నాయకురాలైన ఒక గోపాంగనను ఆండాల్ తల్లి (యీ పాశురంలో) లేపుతున్నది. తానే వచ్చి అందరను మేల్కొల్పుతానని బీరాలు పల్కి, ఇంకను నిద్రబోవుచున్నదీ గోపిక. తన పెరట్లోని దిగుడుబావిలోని కలువలూ, తామరలనూ చూచుకొని మురిసిపోతున్నదీమె. ఈ మధురానందంలో మునిగి తాను చేసిన బాసలను మరిచిపోయినది. ఈమె భగవదనుభవానంద సాగరంలో మునిగి ఇతర విషయాలను మరిచి, ఆ ఆనందానుభూతిలోనే నిమగ్నయైనత్తిట్టి యిట్టి గోపికను (యీ పాశురంలో) మేల్కొలుపుతున్నది గోదా దేవి...

## వైయస్సార్ పోరుబాట కనిగిరిలో విజయవంతం

వైసీపీ శ్రేణులకు ధన్యవాదములు తెలిపిన ఇంచార్జి దద్దాల



(కనిగిరి డిసెంబర్ 28 జనంరి పోర్టర్ ): వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు పెంచిన విద్యుత్ ఛార్జిలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం చేపట్టిన వైసీపీ పోరుబాట కనిగిరి నియోజకవర్గంలో ఆ పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో విజయవంతం అయ్యింది . ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ శ్రేణులు, వివిధ హొదాలలోఉన్న ప్రజా ప్రతినిధులు,కనిగిరి నియోజకవర్గ స్థాయి నాయకులు విరివిరిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజవంతం చేసిన నియోజకవర్గంలోని వైయస్సార్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరికి కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో ధన్యవాదములు తెలిపారు

## ఘనంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ డిసెంబర్ 28 (జనం రిపోర్టర్): 2003-04 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ యొక్క పాఠశాల జ్ఞాపకాలను నిమ్మర వేసుకుంటూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారికి ఆనాడు విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువులను మళ్లీ తమ పాఠశాలకు పిలిపించి ఘనంగా సత్కరించడం జరిగింది. మరియు వారి యొక్క అమూల్యమైన సందేశాలను పొందడం జరిగింది. ఆనాటి విద్యార్థులందరు తమ తమ రంగాలలో ఉంటూ సమాజ హితం కోసం కృషి చేయాలని అలాగే అందరూ కలిసికట్టుగా ఉంటూ ఎవరికి ఎలాంటి అవసరం ఏర్పడిన, సమస్య ఏర్పడిన సమిష్టిగా ఉండాలని నిర్ణహించుకోవటం చాలా చక్కటి పరిణామం. ఉపాధ్యాయులు మాట్లాడుతూ జీవన విధానంలో అత్యుత్తమమైన విలువలని పాటించాలని సంఘజీవిగా ఉండాలని పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిదని వారికి చక్కటి విద్యా బుద్దులు నేర్పాలని మరియు వారిని సరియైన మార్గంలో పయనించేలా పెంచాలని దేశ హితం కోసం కృషి చేయాలని తెలిపారు. కార్య క్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి , ఉపాధ్యాయులు అనంత్ రెడ్డి , నర్సింహ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి , నర్సింహులు , ఖాజా పాషా , స్వరూప టీచర్ , కిష్టయ్య , బురాన్ లు మరియు ఆనాటి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కుల సర్వే జాబితా పై అభ్యంతరాలు ఈ నెల 31 లోగా తెలపాలి



(కాకుమాను డిసెంబర్ 28 జనం రిపోర్టర్): మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన షెడ్యూల్ కులాల వారి కుల సర్వే జాబితా వివరాలను సచివాలయాలలో ఈ నెల 26 న ప్రచురించామని తహసిల్దార్ బి.వెంకట స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాలో నమోదైన షెడ్యూల్ కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ సంబంధిత జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటె స్థానిక వీఆర్వో కు లేదా పంచాయతీ కార్యదర్శి కి ఈనెల 31 లోగా తెలపవలెనని ఆయన కోరారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత




ఆత్మకూరు వనపర్తి డిసెంబర్ 28 జనం రిపోర్టర్: వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి వందనమ్మ కుమారుడు ఎన్ఆర్ఐ కృష్ణబాబు స్థానిక మండల పరిషత్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలలో విద్యార్థులకు శనివారం రోజు క్రీడా సామాగ్రిని అందజేశారు. విద్యార్థులు కష్టపడి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అదేవిధంగా చదువుతోపాటు క్రీడలో రాణించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ప్రైమర్ స్కూల్ హెచ్ఎం అనురాధ ఉపాధ్యాయులు. విద్యార్థినీ విద్యార్థినులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ



డిసెంబర్ 28 పొదిలి జనం రిపోర్టర్: దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం అనే కార్యక్రమం స్టార్ట్ చేసి ఉన్నారు ఈ మేము సైతం అనే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం నిరుపేదలకు కడుపునిండా భోజనం పెట్టాలని వివాహాది శుభకార్యాలయాలలో భోజనం పడ వెయ్యకుండా ఫౌండేషన్ కి అందజేసినట్లయితే ఆ భోజనాన్ని నిరుపేదలకు పెట్టడమే ఈ కార్యక్రమాన్ని చూసిన పొదిలికి చెందిన శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు మిగిలిన భోజనం మాత్రమే కాకుండా స్వయంగా వారే ఒక 50 మందికి ప్రతివారం మంచి భోజనం ఉండి ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది ప్రతి వారం లాగానే ఈ శనివారం కూడా భోజనాన్ని అందజేశారు ఈ భోజనాన్ని ఫౌండేషన్ నిర్వాహకులు పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో తిరుగుతున్న నిరుపేదలకు అందజేయడం జరిగింది. భోజనం అందుకున్న నిరుపేదలు గుడికి వెళ్లకపోయినా స్వయంగా ఈ భోజనాన్ని ఆ దేవుడే మాకు పంపించారని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి, రాధా, రంగ లక్ష్మి మరియు గౌసియా తదితరులు పాల్గొన్నారు.

## 33వ. డివిజన్ లో దశాబ్ద కాలం నాటి కల నెరవేర్చి కల్వర్ బ్రిడ్జి పనులను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్....



రామగుండం /డిసెంబర్ 28(జనం రిపోర్టర్): రామగుండం మున్సిపల్ పరిధిలో స్థానిక 33వ. డివిజన్ లో మదీనా మజీద్ వెనకాల ఉన్న అనేకమంది డివిజన్ ప్రజల నివసిస్తున్న ,ప్రాంతాలలో మూడు కల్వర్టు బ్రిడ్జిలు గత 40 సంవత్సరాల క్రితం వేసినటువంటి కల్వర్టు బిడ్జిలు శిధిలావస్థకు రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, కార్పొరేటర్ దృష్టికి పలుమార్లు తీసుకురావడంతో డివిజన్ ప్రజల కష్టాలు తీర్చడం కోసం కల్వర్టు బ్రిడ్జి పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆర్ జి-1 జి ఎం లలిత్ కుమార్, సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ డి జి ఎం వరప్రసాద్ ,ఇ ఇ వసంత కుమార్ సహాయ సహకారాలతో డివిజన్ అభివృద్ధిలో భాగంగా కల్వర్టు బ్రిడ్జి పనులను ప్రారంభించడం జరిగింది.



ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ, గత పాలకులకు అనేకమార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ డివిజన్ అభివృద్ధికి నోచుకోకపోవడంతో 33వ. డివిజన్ ప్రజలు, కార్మికులు, స్కూల్ పిల్లలు, సకల జనులు ఇబ్బందులను కష్టాలను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి వెళ్లిన వెంటనే స్పందించి, ఆర్ జి -1జి ఎం లలిత్ కుమార్ కి ప్రజల ఇబ్బంది దృష్ట్యా పనులు ప్రారంభించాలని, చెప్పిన వెంటనే సింగరేణి ఉన్నత అధికారులు, స్పందించి పనులు ప్రారంభించడంతో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ కొంతమంది కండ్లుండి చూడలేని వారు పత్రిక ప్రకటనలో కనిపించడం కోసం ఎదుటి వారి పైన బుదద జల్లే ప్రయత్నం చేసి, పైచాతిక ఆనందం పొందుతున్న వారికి ఇది గుణపాఠం, డివిజన్ అభివృద్ధిలో భాగంగానే రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సింగరేణి ఆర్ జి -1 జి ఎం లలిత్ కుమార్ సింగరేణి యాజమాన్యం కు డివిజన్ ప్రజల పక్షాన నిలిచి వారి దశాబ్ద కాలం నాటి శిథిలావస్థకు వచ్చిన బ్రిడ్జిలను తొలగించి, కొత్త బ్రిడ్జిల పనులను ప్రారంభించిన వారికి డివిజన్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఒకేషనల్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ సందర్శన




ఏలేశ్వరం,డిసెంబర్ 28,జనం రిపోర్టర్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ ఆటోమోటివ్ ట్రేడ్ విభాగం లో ఒకేషనల్ ట్రైనర్ బి.మహేష్ ఆధ్వర్యంలో హెూండా షోరూంలో ఇండస్ట్రియల్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో మెలకువలు నేర్చుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎం.చిన్నబాబు,ముప్వల లోవ ప్రసాద్,దలె వెంకట రమణ,డి. శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వర్క్ షాప్ లో పాల్గొని వచ్చిన ఎన్విరాన్మెంట్ అధికారి ప్రసాద్ కి ఘనంగా సన్మానం చేసిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ....



రామగుండం /డిసెంబర్ 28(జనం రిపోర్టర్): మినిస్ట్రీరిస్ అఫ్ కోల్, డిఏఆర్పిఎస్ స్పెషల్ క్యాంపెన్ 4.0 ఎక్సబిషన్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో భీం ఆడిటోరియంలో జరిగిన వర్క్ షాప్ లో పాల్గొన్న సింగరేణి ద్వార ఆర్జీ -1 ఇన్విరాన్మెంట్ డిజిఎం అధికారి కె. ఆంజనేయ ప్రసాద్ పాల్గొనడం శుభపరిణామం.దేశ వ్యాప్తంగా ఉన్న కొన్ని సంస్థలను ఎంచుకున్న డిఏఆర్పిఎస్ స్పెషల్ క్యాంపెన్, మినిస్టీస్ అఫ్ కోల్ ఆధ్వర్యంలో దాదాపు తొమ్మిది శాఖలకు సంబంధించి గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సింగరేణి సంస్థ ఆర్జీ -1 జి ఎం లలిత్ కుమార్ సహకారంతో ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్ నేతృత్వంలో క్లినింగ్ రివర్ పేరుతో గత మూడు నెలల క్రింద గోదావరి తిరనా క్లీనింగ్ రివర్ పేరుతో చెత్త, చెదారం, మురుగు శుభ్రంగా చేయడం ద్వారా సింగరేణి యాజమాన్యం చేసిన పనిని గుర్తుంచిన గుడ్ గవర్నెన్స్ వర్క్ షాప్ కు సింగరేణి మొత్తంలో ఆర్జీ -1 ఎన్నిక కావడం శుభసూచిక అని ఆర్జీ -1 జిఎం డి. లలిత్ కుమార్ సహకారంతో వారి ప్రోత్సాహంతో దేశ రాజధానిలో భీం ఆడిటోర్యంలో జరిగిన గుడ్ గవరెన్స్ వర్క్ షాప్ లో ముఖ్యతిథులుగా పాల్గొన్న సైన్స్ అండ్ టెక్నాలజీ,మినిస్టర్ అఫ్ ఎర్త్ సైన్స్ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ జితేందర్ సింగ్ పాల్గొన్నారని, జితేందర్ సింగ్ కి సింగరేణి ద్వార చేసిన గోదావరి క్లీనింగ్ పై ఎన్వెరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్ వర్క్ షాప్ లో ప్రెజెంటేషన్ చేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. దేశ రాజధానిలో ఇంత పెద్ద వర్క్ షాప్ లో మొదటి సారి సింగరేణి సెలక్ట్ కావడం, ప్రప్రదం అని వర్క్ షాప్ లో పాల్గొని ప్రశంస పత్రం పొందడం పట్ల సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాలు, హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ 23-డిసెంబర్ -2024 తేదీన జరిగిన ఢిల్లీలోని భీం ఆడిటోరియంలో దేశ వ్యాప్తంగా సంస్థలను సెలక్ట్ చేయడం అందులో సింగరేణి వ్యాప్తంగా ఆర్జీ -1 ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్ పాల్గొనడం సింగరేణికె గర్వకరణం అని, సింగరేణి ఆర్జీ - 1 జి ఎం డి. లలిత కుమార్ గారి ప్రోత్సాహంతో జాతీయ స్థాయిలో సింగరేణి ఆర్జీ -1ను నిలబెట్టడం జిఎం లలిత్ కుమార్ కే దక్కుతుందని, కావున ఢిల్లీ వర్క్ షాప్ లో పాల్గొని తిరిగి వచ్చిన కే అంజనేయ ప్రసాద్ కి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి, శాలువతో ఘనంగా సత్కరించడం జరిగిందని మద్దెల దినేష్ పేర్కొన్నారు. ఆర్జీ-1 విటిసి డిప్యుటీ జిఎం డాన్యల్ కుమార్, రేణికుంట్ల నరేంద్ర, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతకు ఆత్మీయ అభినందన సన్మానం....



రామగుండం /డిసెంబర్ 28(జనం రిపోర్టర్): మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో . జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై గ్రహితను ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారి నుండి దేవి ప్రవంతి అవార్డు అందుకున్న సందర్భంగా ఈ సత్కారం చేయడం జరిగింది. కన్నాల మాజీ ఎంపిటిసి గా పనిచేసి ప్రజలకు సేవ చేయడమే కాకుండా వివిధ సేవా కార్యక్రమాల్లో, సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొని తాను ఉచితంగా పేద విద్యార్థులకు విద్యను అందించి సహాయం చేయడంలో ముందుండే గొప్ప వనిత, భర్తకు తోడునీడగా ఉండి తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన భార్యాభర్త లిద్దరికీ అవార్డు రావడం సంతోషమని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు దేవ భారతి, పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఆర దేవకర్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గంట బబీత, భీమరపు కోటేశ్వరరావు, దేవి లచ్చన్న, శ్రీశైలం, రాష్ట్ర కార్యదర్శి గాదం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ, బియ్యం అందజేత

పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



జూలపల్లి, డిసెంబర్ 28, జనం, రిపోర్టర్: జూలపల్లి మండలంలోని, వడుకాపూర్ గ్రామానికి చెందిన ఒడ్నాల నర్సమ్మ మరియు అబ్బాపూర్ గ్రామానికి చెందిన బొమ్మనవేని వీరయ్య ఇటీవలే అనారోగ్య కారణాల చేత మరణించగా విషయం తెలుసుకున్న రఘువీర్ సింగ్ వారింటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, స్థానిక నాయకుల కోరిక మేరకు నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఒక్కో కుటుంబానికి యాభై కేజీల చొప్పున బియ్యాన్ని అందించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సుంకనపల్లి భూమయ్య, సుంకనపల్లి రమేష్, ఒడ్నాల కనకయ్య, ఒడ్నాల రాజయ్య, ఒడ్నాల సంపత్, తువ్వ లింగయ్య, ఎండి అన్నుమియా తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం

ఆర్ అండ్ బి చీఫ్ ఇంజినీర్ నయీముల్లా తో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పరిశీలన



ఏలేశ్వరం,డిసెంబర్ 28, జనం రిపోర్టర్: కాకినాడ జిల్లా ప్రతిపాదు నియోజకవర్గము ఏలేశ్వరం మండలం రమణయ్యపేట, జే అన్నవరం రహదారిని ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లా తో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నూతన ఏడాదిలో నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. ముఖ్యంగా రమణయ్యపేట , జే అన్నవరం రహదారి ధ్వంసం కావడంతో ఏజెన్సీ ముఖద్వారం ఏలేశ్వరం రావడానికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రహదారి పునర్నిర్మాణ పనులు వేగవంతం చేసి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు ఈ స్థాయిలో ధ్వంసం అయ్యాయని సత్యప్రభ రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జగన్ దురాశ పేదలపై విద్యుత్ భారం




రేపల్లె డిసెంబర్ 28 జనం రిపోర్టర్: జగన్మోహన్ రెడ్డి దురాశతోనే రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం పడిందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్ వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్ రెడ్డి చర్యలను విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిందని వైసిపి నాయకులు నిరసన కార్యక్రమాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ఐదు సంవత్సరాల అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని గుర్తు చేశారు. అబద్ధాలు, అన్యాయాలు, అక్రమాలతో ఐదు సంవత్సరాలు అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడిపిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడం లేదని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. విద్యుత్తు డిస్కములతో 2025 వరకు ఒప్పందం చేసుకొని సర్ చార్జీలు, ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై పెను భరం మోపింది మీరు కాదా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకొస్తే సంపూర్ణ మధ్య నిషేధం చేస్తామని, సిపిఎస్ రద్దు చేస్తామంటూ ఉద్యోగులను నమ్మించడం, పోలవరం నిర్మాణం పూర్తిచేసే ఎన్నికలకు వెళ్తామంటూ అబద్ధాల మీద అబద్ధాలు చెప్పటాన్ని ప్రజలు గమనించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలల గడవక ముందే విద్యుత్ ఛార్జీలు పెరిగాయి అంటూ విష ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై పడిన విద్యుత్తు పెను భారాన్ని తగ్గించే ప్రయత్నాలు పై చర్చలు జరుగుతుందని చెప్పారు. రూ.1,29,000 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని జగన్ ప్రజలపై మోపారు అనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్ర పోషించాలి కానీ పరువు పోగొట్టుకునే పనులు చేయవద్దని హితవు పలికారు. ఇకనైనా రోడ్లపై అబద్ధపు ప్రచారాలు చేయటం మానుకొని హుందాగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చెత్తను పుష్ కార్టులలో వేయాలి



రేపల్లె డిసెంబర్ 28 జనం రిపోర్టర్: పురపాలక సంఘ ప్రజలు తమ ఇళ్లల్లో వచ్చే చెత్తను పుష్ కార్టు లలోనే వేయాలని మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం కొరకు స్థానిక ఓపెన్ థియేటర్ స్కూల్లో చెత్తను సేకరించేందకు పుష్ కార్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రోడ్లపైన డ్రైనేజీలలో చెత్తను వేయకుండా పుష్ కార్టులలో వేయాలన్నారు. పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చి చెత్తన సేకరిస్తారని చెప్పారు. చెత్త సేకరణకు వచ్చినప్పుడు మాత్రమే ఇళ్లల్లో ఉన్న వ్యర్థాలను వారికి వేయాలని రోడ్లపై వేయకూడదని సూచించారు. రేపల్లెలో పారిశుద్ధ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ సూచనల మేరకు మొత్తం 60 పుష్కార్టులను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో వార్డుకు రెండు కార్డులను కేటాయించి చెత్తను సేకరించే ఏర్పాటు చేశామన్నారు.పారిశుద్ధ కార్మికులకు ప్రజలు సహకరించి పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచే చర్యల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజలపై విద్యుత్ భారం జగన్ పుణ్యమే



రేపల్లె డిసెంబర్ 28 జనం రిపోర్టర్: ప్రజలపై విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో భారం మోపింది జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిందని వైసీపీ శ్రేణులు ఆందోళనలు చేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని చమత్కరించారు. గతంలో వైసిపి చేసిన పాపం వలన ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన కాలంలో రాష్ట్రంలో పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని గుర్తు చేశారు. చట్టాన్ని ధిక్కరించి పిపిఏఎల్ రద్దుచేసి తక్కువ ధరలో విద్యుత్తు కొనుగోలు చేయకుండా కమిషన్లకు కక్కుర్తి పడి అధిక ధరలకు విద్యుత్తును కొనుగోలు చేశారని ఆరోపించారు. విచ్చలవిడి పాలనతో విచ్చలవిడి మార్గదర్శకాలతో విద్యుత్ సంస్థలను అప్పుల వలయంలోనికి నెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. 2014లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 22.5 మిలియన్ ల లోటు లో ఉన్న విద్యుత్ సంస్థలను 2019 లో మిగులుగా అప్ప చెప్పిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2019 నుండి అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రూ.1,29,000 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపారని విమర్శించారు. అప్పులు, తప్పులు, అవినీతి కుంభకోణాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. తామేదో పునీతులమన్నట్టు విద్యుత్ చార్జీలు పెంచారంటూ కూటమి ప్రభుత్వంపై ధర్నాలు చేయటాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. ప్రజా జీవితంలో ఉండాలనుకుంటే తప్పుడు ప్రచారాలు మాని వాస్తవంలోనికి వచ్చి బ్రతకాలని వైసీపీ శ్రేణులకు హితవు పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, పట్టణ అధ్యక్షుడు జిపి రామారావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, అనగాని వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, జీవి నాగేశ్వరరావు, రవి, సూర్య రాజు పాల్గొన్నారు

## ఏలేశ్వరం టౌన్ అధ్యక్షుడు ఎన్నిక

ఏకగ్రీవంగా ఎన్నికైన పైల అయ్యప్ప



ఏలేశ్వరం, డిసెంబర్ 28, జనం రిపోర్టర్: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం. ఏలేశ్వరం టౌన్. లోని మండల టౌన్ అధ్యక్షుని నియామకం జరిగింది. అధ్యక్ష ఎన్నికలు భాగంగా ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష స్థానానికి నిలబడడం జరిగింది. ఈ ముగ్గురు అభ్యర్థులలో పైల అయ్యప్ప , చింతల. పాండవులు , రౌతు వెంకన్న బాబు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాకా చేయడం జరిగింది. ఈ ముగ్గురు నామినేషన్ దాఖలు చేయగా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అంతిమంగా పైల. అయ్యప్పను అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. యొక్క ఏలేశ్వరం టౌన్ రిటర్నింగ్ ఆఫీసర్ ఉమ్మిడి. వెంకట్రావు మరియు జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కామినేని. జయ శ్రీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ మట్టా. మంగరాజు ఏలేశ్వరం టౌన్ ఎలక్షన్ అబ్జర్వర్ సింగిలిదేవి సత్తిరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికైన ధ్రువీకరణ పత్రం ఇచ్చి ఏలేశ్వరం టౌన్ అధ్యక్షునిగా పైల అయ్యప్పను నియమించడం జరిగింది అని ఉమ్మిడి. వెంకట్రావు తెలియజేయడం జరిగింది

## ఆన్లైన్ గేమ్ పేరుతో మోసపోయిన ఒక ప్రభుత్వ ఉద్యోగి....

### అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడుని పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీస్ లు....



రామగుండం /డిసెంబర్ 28(జనం రిపోర్టర్): ఆన్లైన్ గేమ్ పేరుతో మోసపోయిన ఒక ప్రభుత్వ ఉద్యోగి, 24-డిసెంబర్ -2024న, పెద్దపల్లి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి 1,36,96,290 రూపాయలు మోసపోయిను అని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కి రాగా, డిజి షికా గోయల్ ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ,డి ఎస్ పి యం.వెంకటరమణ, ఇన్స్పెక్టర్ జె. కృష్ణమూర్తి కేసు నమోదు చేసి, పరిశోదన ప్రారంబించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడుని మంచిర్యాల బస్టాండ్ నందు పట్టుకొని విచారించగా మహమ్మద్ అబ్దుల్ నయీం వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి: ఎక్సైజు కానిస్టేబుల్ ఇందిరా నగర్, మస్జిద్ కార్నర్, రామగుండం, పెద్దపల్లి జిల్లా, తెలంగాణా రాష్ట్రం ఇతడు దఫా బెట్ అప్ ద్వారా డబ్బులు ఇన్వెస్ట్ చేస్తున్న అని చెప్పి, తనకు ఎక్కువ మొత్తం లో ప్రాఫిట్ వస్తాయని నమ్మించి, తరచూ డబ్బులు వేయించుకొని వాటిని అతని అవసరాల కోసం వాడుకొన్నాడు. అంతే కాకుండా షేర్ మార్కెట్ లో కూడా డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేస్తే డబ్బులు బాగా వస్తాయని చెప్పి, డబ్బులు తీసుకున్నాడు, అట్టి నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ, డి ఎస్ పి యం.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవరు కూడా ఆన్లైన్ గేమ్స్, షేర్ మార్కెట్ ను నమ్మి మోసపోకూడదు, సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్ లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయకూడదు, సైబర్ మోసాలకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు.

## అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం




ఎటపాక డిసెంబర్ 28జనంరి పోర్టర్: ఎటపాక మండలం చోడవరం పంచాయితీ మద్దెలగూడెం గ్రామంలో సొందె చిలకమ్మ అనారోగ్య కారణంగా మరణించారు వారిది చాలా నిరుపేద కుటుంబమని ఈ విషయాన్ని సవలం ముత్తులు శ్రీధర వీరాస్వామి కణితి మధు గౌరవ జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు జమాల్ ఖాన్. కి ఈ విషయాన్ని తెలియజేయంగనే మరణించిన కుటుంబానికి 5000 . రూపాయలు మృతురాలు కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సోంది చలపతి ఊయిక రాంప్రసాద్. చిట్లూరి రత్నాకర్ గ్రామస్తులు జమాల్ ఖాన్చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నా వాహనాలు సిజ్ చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 28 (జనం రిపోర్టర్): వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దన్నారం గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు దాడిలు చేసి 7గురు వ్యక్తులను పట్టుకుని,2 లారీలు, 1టిప్పర్ మరియు 1జెసిబిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి విషయం పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది . టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ని సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించవచ్చు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి




చీరాల డిసెంబర్ 28 (జనం రిపోటర్ ) రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి శనివారం చీరాలలో పర్యటించారు. స్థానిక హైదర్ పేట ఎంపీపీ స్కూల్ ను సందర్శించి రికార్డ్స్ పరిశీలించి, పిల్లలతో మాట్లాడారు. అనంతరం మెనూ పరిశీలించి పాఠశాల సిబ్బంది బాలల పట్ల ఎలాంటి వివక్షత చూపిన, హక్కులకు భంగం కలిగించినా కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు బాలల భవిష్యత్తుకి పునాదులు వేసే మార్గదర్శకులుగా ఉండాలని, పిల్లల హక్కులకు భంగం కలిగిస్తే వారి మీద జూవినల్ జస్టిస్ యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలు



అందరికీ పౌష్టికాహారం అందేలా చూడాలనీ, ఎవ్వరూ రక్తహీనతతో బాధ పడకూడదనీ హెచ్చరించారు. అనంతరం చీరాల రోటరీ క్లబ్ నందు చైల్డ్ కమిషన్ మెంబర్ హెూదాలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై రివ్యూ నిర్వహించారు. బాపట్ల జిల్లా నందు చైల్డ్ మ్యారేజేస్, ఫోక్స కేసులు పూర్తి స్థాయిలో తగ్గించి బాపట్ల జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దాలని, అందుకుగాను అన్ని ప్రభుత్వ శాఖల సహకారాలు అందించేవిధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రొబిషన్ ఆఫీసర్ సౌందర్య, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా, బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు, ఎస్పై రాజ్యలక్ష్మి, చైల్డ్ కేర్ ఇనిస్ట్యూషన్స్ ఇన్చార్జులు, మేనేజ్మెంట్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి సిబ్బంది, శిశు గృహ సిబ్బంది, సిడిపిఓ సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు

కూటమి ప్రభుత్వం రాకతో అన్నక్యాంటీన్లకు జవసత్వాలు

పేద వర్గాల్లో వెల్లివిరిస్తున్న సంతోషం



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ డిసెంబర్ 28 (జనం రిపోటర్ ) : అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. పేదల ఆకలి తీర్చేం దుకు అన్న క్యాంటీన్లు మళ్లీ తెరచుకోవడంతో సర్వత్ర హర్షం వ్యక్తమవుతోందని ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం నందిగామ పట్టణంలోని అన్న క్యాంటీన్ సందర్శించారు. నల్లాని బల్లెమ్మ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారులు రామ్మోహన్, రవి కుమార్ లు అన్న క్యాంటీన్లో అన్నదానం చేయడం పట్ల సౌమ్య వారిని అభినందించారు. నాయకులు కార్యకర్తలు వారి పుట్టినరోజులు వివిధ శుభకార్యాలు జరుపుకొని సందర్భంలో ఈ విధంగా అన్న క్యాంటీన్లో అన్న సమారాధనకు సహకరిస్తున్న దాతలందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ:- గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ అన్న క్యాంటీన్లను మూసి వేశారని , అయితే రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే అన్నక్యాంటీన్ల వ్యవస్థను పునఃప్రారంభిం చిందన్నారు. అన్నక్యాంటిన్లు అందుబాటులోకి రావడంతో పేద, సామాన్య తరగతి ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. పేదలకు మూడుపూటలా రుచికరమైన భోజనం అందిఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్నక్యాంటీన్లు మూసివేసినా టీడీపీ నేతలు స్వచ్ఛం దంగా గత ఐదేళ్లుగా వాటిని నడిపి పేద వర్గాల ఆకలి తీర్చారు. పేదల కడుపు నింపుతున్న అన్నక్యాంటీన్లకు పూటపూటకు ప్రజాదరణ పెరుగుతూ వస్తోందన్నారు . నియోజకవర్గ



కేంద్రానికి వివిధ సమస్యలు తెలపడానికి వచ్చే పేదలకు అన్న క్యాంటిన భోజనంతో ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోందన్నారు. అనంతరం తంగిరాల సౌమ్య స్థానిక కూటమి నేతలతో కలిసి రైతు బజారును సందర్శించారు. ధరలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సాధారణ ధరలకే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు బజార్లలో కూరగాయలు విక్రయించే ధరల పట్టిక తప్పని సరిగా ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# నార్పల అభివృద్ధి ప్రతి ఒక్కరు నడుం బిగిద్దాం

## విద్యా, వైద్యానికే శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ మొదటి ప్రాధాన్యత



నార్పల **/డిసెంబర్ 28(జనం రిపోర్టర్):** ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశ హాల్ ప్రారంభించిన బొందలవాడ శివకృష్ణచౌదరి.. మెరుగైన విద్యా, వైద్యం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ పని చేస్తుందని బొందలవాడ శివకృష్ణచౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యాశాలలో శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సమావేశపు మందిరాన్ని శనివారం ఆ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివకృష్ణచౌదరి ప్రారంభించారు. ముందుగా ఆయన ఆసుపత్రి వద్దకు రాగానే ప్రజలు, వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివకృష్ణచౌదరి మాట్లాడుతూ మండలంలో అనేక మంది యువత ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగుల మిగిలిపోతున్నారని. వీరి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా త్వరలోనే మండల కేంద్రంలో ట్రస్ట్ ఆఫీస్ నిర్మించి ఉచితంగా వివిధ రకాల ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి, పోటీ పరీక్షల శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి యువతను తీర్చి దిద్దుతామని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసౌకర్యాలు అందించేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా మేమున్నామంటూ శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ బృందం ముందుంటోందని. ముఖ్యంగా కరోనా సమయంలో వారు అందించిన సేవలు చిరస్మరనీయమని అన్నారు. అలాగే నార్పల, బి.పప్పూరు ప్రభుత్వ వైద్యాశాలల్లో మాతృసురక్ష ద్వారా దాదాపు 6 సంవత్సరాల నుండి గర్బిణీ మహిళలకు ఉచిత భోజనం, ఆసుపత్రిల్లో మౌలిక సదుపాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంతో సమానంగా శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, రంగాపురం సర్పంచ్ కుళ్లాయప్ప, బలిజ సంఘం అధ్యక్షులు ఇండ్ల రంగనాథ్, మాజీ ఎంపిటిసీ సభ్యులు ఆకుల లోకనాథ్, పోస్ట్ పుల్లారెడ్డి, యంగ్ ఇండియా నాగభూషణ, గూగూడు లక్ష్మిరెడ్డి, నరసాపురం శ్రీరామ్ చౌదరి, చామలూరు శ్రీనివాసులు, బండ్లపల్లి శేషానందరెడ్డి, పసుపులేటి లక్షినారాయణ, పప్పూరు శ్రీనివాసులు, గొల్లపల్లి పోతులయ్య, గూగూడు నరసింహుడు, సిద్ధరాచర్ల నాగభూషణ, కొట్టాల సతీష్, జగదీష్ చౌదరి, ఇండ్ల రాము, శివప్రసాద్, బుడెన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కదిరిబాబురావు అల్లుడు మృతి

## కదిరిని ఫోన్ లో పరామర్శించిన కనిగిరి నేతలు





(కనిగిరి డిసెంబర్ 28 జనంరి పోర్టర్ ): కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు అల్లుడు విష్ణుస్వరూప్ శనివారం హైదరాబాద్ లో మృతిచెందారు. ఆయన గుండెపోటుతో మృతిచెందినట్లు సమాచారం. విష్ణుస్వరూప్ మాజీ ఎమ్మెల్సి సి. రామచంద్రయ్య కుమారుడు. ఆయన మృతి పట్ల కనిగిరిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు సంతాపాన్ని తెలిపారు. కదిరిబాబురావును ఫోన్ లో పరామర్శించి ఆయనకు మనోధైర్యాన్ని నింపారు

# నందిగామ పట్టణంలోని 8, 9,10 వార్డులలో ప్రజలకు కమిషనర్ ఈవీ రమణబాబు విజ్ఞప్తి



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **/డిసెంబర్ 28(జనం రిపోర్టర్):** నందిగామ పురపాలక సంఘం పరిధిలో గల ముక్కపాటి కాలనీ ఈ.ఎల్.ఎస్.ఆర్ శిధిలావస్థలో ఉన్నందున అత్యవసరంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ముక్కపాటికాలనీ ఈ. ఎల్. ఎస్.ఆర్ ద్వారా మంచి నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాము మరియు ముక్కపాటి కాలనీ ఈ.ఎల్. ఎస్.ఆర్ ద్వార సరఫరా నిలిపివేసినందున ప్రత్యామ్నాయముగా కీసర మెయిన్ పైప్లైన్ నుండి ఇంటర్ కనెక్షన్స్ మరియు మరమత్తులు చేయడం జరుగుచున్నవి. కావున ముక్కపాటి కాలనీ మరియు రైతుపేట (8, 9, 10 వార్డులలో గల) ప్రజలకు 5 నుండి 6 రోజుల వరకు త్రాగు నీటికి అంతరాయం ఏర్పడటం వలన ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయగలవారమని తెలియపరచుకోనుచున్నాము. కావున ఆ ప్రాంత ప్రజలు సహకరించవలసిందిగా కమిషనర్ ఇవి రమణ బాబు కోరారు.

# చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, ప్రజలకి ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తప్పవు....

## రౌడీ షీటర్స్, ట్రబుల్ మాంగార్స్ కి కౌన్సిలింగ్ నిర్వహించిన డీసీపీ భాస్కర్....



రామగుండం **/డిసెంబర్ 28(జనం రిపోర్టర్):** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో ఏలాంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పలకూడదని, ప్రజలను ఇబ్బందులు కలుగవద్దని, ముందస్తు చర్యల్లో భాగంగా మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్స్, ట్రబుల్ మాంగర్స్ పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించడం





జరిగింది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ,ఈ నూతన సంవత్సర వేడుకలు ప్రజలు అందరూ జరుపుకోవడం కోసం, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మీ వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా, మీరు మీ కుటుంబ సమేతంగా తమ తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని షీటర్స్, ట్రబుల్ మంగర్ లను డీసీపీ హెచ్చరించారు. వేడుకల వేళ మద్యం సేవించి నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వేగంగా వాహనాలు నడపడం, ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం, దాడులకు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడునుఅని డీసీపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించాలి

## బాపట్ల డిపిఓ కేఎల్ ప్రభాకర రావు



జనం రిపోర్టర్ - బాపట్ల :- గ్రామపంచాయతీలలో మౌలిక వసతులు కల్పనలో ప్రజల అవసరాలు తీర్చడంలో అందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలు పరచడంలో పంచాయతీ కార్యదర్శులు కీలకంగా పనిచేయాలని బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి కేఎల్ ప్రభాకర్ రావు చెప్పారు. శనివారం బాపట్ల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లాలోని 25 మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఇఓపిఆర్ ఆర్డీలు తో డిపిఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. డిపిఓ ప్రభాకరరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో అనేక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగా స్వర్ణ గ్రామ పంచాయితీ ద్వారా ఇంటి పనులు నీటి పన్నులు జాబితా తాజాపరచటం , చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను మెరుగుపరచడం, పారిశుధ్య కార్యక్రమాలకి పెద్దపీఠ వేయడం,స్వమిత్వ ద్వారా భూముల రీ సర్వే, పల్లె పండుగ,విజి బుల్ వర్క్స్ పేరిట రానున్న సంక్రాంతి పండుగ లోపు రోడ్లు భవనాలు లాంటి వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని భావిస్తుందని ఇలాంటి కార్యక్రమాలు అన్నింటిలో ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కార్యదర్శులు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల , బాపట్ల, రేపల్లె డివిల్పిఓలు శివన్నారాయణ, పులి శరత్ బాబు, నరసింహారావు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి....

## ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ఎ.గౌస్ డిమాండ్....



రామగుండం **/డిసెంబర్ 28(జనం రిపోర్టర్):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి, ఆర్జీ వన్ బ్రాంచి అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ఎ.గౌస్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను అడిగి అనంతరం మాట్లాడుతూ, ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత రెండు నెలలుగా పెండింగ్ వేతనాలు కాంట్రాక్టర్ ప్రసాద్ చెల్లించడం లేదని, వెంటనే వారి పెండింగ్ వేతనాలు కాంట్రాక్టర్ ప్రసాద్ చెల్లించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి ప్రతి నెలా 7వ. తేది లోపు చెల్లించాల్సిన వేతనాలు 20వ తారీకు దాటినా కాంట్రాక్టర్ ఇవ్వడం లేదని, ఇది సరైన విధానం కాదని, దీని వల్ల వారు ఆర్థిక ఇబ్బందుల్లో పడుతారని, వెంటనే ప్రతి నెలా 7వ. తేది లోపు వారికి వేతనాలు కాంట్రాక్టర్ చెల్లించె విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి ప్రతి నెలా వేతన స్లిప్ లు, ఇవ్వాల్సి ఉండగా కాంట్రాక్టర్ ఇవ్వడం లేదని, వెంటనే వారికి వేతన స్లిప్ లు, ప్రతి నెలా ఇచ్చే విధంగా,ప్రతి సంవత్సరం వారికి సి.ఎం.పి.ఎఫ్ స్లిప్ లు,వెంటనే వారికి పి.ఎఫ్ నిల్వ తో కూడిన సి.ఎం.పి.ఎఫ్ స్లిప్ లు, ప్రతి సంవత్సరం వారికి యూనిఫాం లు,యూనిఫాం లు, ఇచ్చే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మెడికల్ బుక్స్ ఇవ్వాల్సి ఉండగా, ఇంత వరకు మెడికల్ బుక్స్ ఇవ్వలేదని వెంటనే వారికి మెడికల్ బుక్స్ ఇచ్చే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా సింగరేణి సి అండ్ ఎండి గత కొన్ని నెలల క్రితం ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని,అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ఈ.ఎస్.ఐ సౌకర్యం కల్పించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఏరియా హాస్పిటల్ డిపార్ట్మెంట్ సలహా దారు దాసరి అనిల్, ముఖ్య నాయకులు సంతోష్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్ గుంటూరు రాక...



పొన్నూరు డిసెంబర్ 28. జనం రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ ఈనెల 30న గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తున్నారని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ పై సమావేశాలు నిర్వహించి దళిత నాయకులు,వివిధ సంఘాలు నుండి అభిప్రాయాలు వినతులు స్వీకరించనున్నారని తెలిపారు. పొన్నూరు పట్టణ ఎస్సీ సామాజిక వర్గం, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు హాజరవ్వాలన్నారు.

# ఎం జె పీ కళాశాలలో వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం




గుడిబండ డిసెంబర్ 28 జనంరి పోర్టర్: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం పై శిక్షణ



తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జోసెఫిన్ ప్రైజీ హాజరయ్యారు ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత ఒత్తిడికి అలసటకు ఎలా తట్టుకోవాలి పలు అంశాలపై విద్యార్థినీయులకు శిక్షణ తరగతులు గురించి అవగాహన కల్పించారు. ఇంటర్మీడియట్ తరువాత నీట్ ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని విద్యార్థినీయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసాద్, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ హై స్కూల్లో గణిత దినోత్సవం



పొన్నూరు డిసెంబర్ 28. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం గణిత దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వివిధ గణిత శాస్త్ర పరికరాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన గణిత శాస్త్ర పరికరాలను పాఠశాల సిబ్బందితోపాటు పలువురు తిలకించారు. విద్యార్థుల ప్రతిభను వారు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం శివ నాగరాజు, ప్రిన్సిపల్ భార్గవి దేవి పాల్గొని మాట్లాడుతూ భావితరాలకు గణిత శాస్త్ర పితామహుడు శ్రీ రామానుజన్ చేసిన సేవలను వారు కొనియాడారు. విద్యార్థి దశ నుంచే వివిధ సబ్జెక్టులతో పాటు గణిత సబ్జెక్టును ఏకాగ్రతతో చదివి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని వారు సూచించారు. అధ్యాపక బృందం తిరుమలరావు, బేబీ, రాణ ప్రతిభా, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

# చలో ఎంవి ఫౌండేషన్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తేజ ఫంక్షన్ హాల్ అనంతగిరిపల్లి..!!

## విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్య అతిథులు హాజరవుతున్న ఎం వి ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు శాంత సిన్హా..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 28 (జనం రిపోర్టర్): పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి 1998సంవత్సరము నుండి ప్రారంభించిన మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ లో ప్రారంభించి మొదలుకొనిబడికి వెళ్ళని పిల్లలందరూ బాల కార్మికులుగా ఉండకూడదని ఉద్దేశంతో బడిలో చేర్పించి విద్యను అందించాలనే ఉద్దేశంతో నవాబుపేట మండలం నుండి పాదయాత్రలు మొదలుకొని మర్పల్లి మండలం లో యాత్ర ముగింపు చేసిన సంఘటన గుర్తు చేసుకుంటున్నారని పూర్వ విద్యార్థులు అంటున్నారు మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా గొప్ప మేధావి శాంత సిన్హా బాల కార్మికులందరినీ బడిలో చేర్పించి వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని విద్యార్థులకు అనేక రకమైన క్యాంపులు నిర్వహించి వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందించిన గొప్ప మేధావి ఉమ్మడి రాష్ట్రంలోను, మహారాజ్పేట్, గండిపేట్, మోకిలా, ఆనూర్, పరిగి, శివారెడ్డి పెట్, సింగపురం, వట్టి మీనపల్లి, రాజేంద్రనగర్లో అక్కడక్కడ క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు కావలసిన వస్తువులన్నీ నిర్వహించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల సౌకర్యాలు చదువు నేర్పిన ఘనత ఇవి ఫౌండేషన్ కి దక్కిందని అన్నారు. పూర్వ విద్యార్థులందరూ ప్రతి ఒక్కరు పౌండేషన్లు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలలో చేరిన ఘనత విద్యార్థులకు దక్కిందన్నారు. విద్యార్థులందరూ దానిని దృష్టిలో ఉంచుకొని పూర్వ విద్యార్థులందరూ ఒకరికి ఒకరు ఫోన్ ద్వారా సమాచారాన్ని చేర్చుకొని మనకు విద్యను అందించిన మా గొప్ప మేధావులను, మరియు మనకు విద్యను ఏర్పడినటువంటి ఉపాధ్యాయులను అందరిని పిలిచి గతంలో జన్మించిన కార్యక్రమాలను నేడు విద్యార్థుల సమ్మేళనం లో అందరం





కలుసుకుందామని ఆలోచించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పూర్వ విద్యార్థులందరూ వెయ్యి పన్నెండు వందల మంది వరకు నేడు హాజరవుతున్నారని వారు ఆనందోత్సవాలతో నిండిపోయారు. వారికి విద్యను అభ్యసించినటువంటి గురువులను, మరియు ఆట పాటలు నేర్పిన గొప్ప మేధావులను గతంలో చదువు కొరకు నేర్చుకున్న పాటలను ఆటలను నేడు మళ్లీ ఒకసారి గుర్తు చేసుకుని అలాడుతో పాడుకుంటూ అందరము కలవాలని ఆలోచనతో పూర్వ విద్యార్థులు ఎక్కడెక్కడ ఉన్నారో వారందరికీ పూర్ణద్వారా సమాచారం ఇచ్చుకుంటూ నేడు వికారాబాద్ జిల్లా ప్రాంతంలోని అంతగిరి పల్లి తేజ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పూర్వం విద్యార్థులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న. మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మరియు గతంలో విద్యను విద్యార్థులకు బోధించినటువంటి ఉపాధ్యాయులందరూ మరియు మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ లో కార్యక్రమాలు పాలుపంచుకున్న పాలుపంచుకున్న వారందరూ హాజరుకావాలని పూర్వ సమ్మేళన విద్యార్థులు కోరుచున్నారు..

# పాఠశాల విద్యార్థులకు పోలీసు విధులపై అవగాహన



పొన్నూరు డిసెంబర్ 28. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో శనివారం కేంబ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో పోలీస్ విధి నిర్వహణ పై రూరల్ సీఐ యాదల కోటేశ్వరరావు అవగాహన కల్పించారు. శాంతి భద్రతలు నిర్వహించటంలో పోలీసుల పాత్ర వినియోగించే ఆయుధాలు, ఎఫ్ఐఆర్ నమోదు, పోలీస్ స్టేషన్ సిబ్బంది వారి విధులు తదితర అంశాలపై విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించారు. పాఠశాల దశ నుంచే చట్టం పరిధిలోని అంశాలు తదితర వాటిపై ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని సిఐ కోటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో క్రైమ్ బ్రిడ్జి పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సీఎం సహాయానిధి చెక్కులు పంపిణీ



పొన్నూరు డిసెంబర్ 28. జనం రిపోర్టర్: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సూచనల మేరకు శనివారం ఆ పార్టీ శ్రేణులు పంపిణీ చేశారు. పొన్నూరు పట్టణం నిడుబ్రోలు 11వ వార్డుకు చెందిన పాములపాటి సాంబశివరావు కురూ .1,52, 202 లక్షలు, 24వ వార్డుకు చెందిన కొడాలి వెంకట సూర్యావతి కి రూ.95,837 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించున్న మేము ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ను సహాయం కోసం అడిగితే, అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, నాయకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ పార్టీజెండా ఆవిష్కరణలు...



వేటపాలెం డిసెంబర్ 28 (జనం రిపోటర్ ): సిపిఐ పార్టీ స్థాపించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా మండలంలోని కొత్త రెడ్డిపాలెం లో అక్కల కృష్ణారెడ్డి సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వేటపాలెం సెంటర్లో సిపిఐ నాయకులు షరీఫ్ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బత్తుల సామ్యూల్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పార్టీ స్థాపించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా అన్ని రాష్ట్రాలలో గ్రామ గ్రామాన జండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరుగుతున్నాయని. ఈ వంద సంవత్సరాలలో పేదలకు, బడుగు బలహీన వర్గాలకు, కాంటాక్ట్ కార్మికులకు ,నిరుద్యోగుల పక్షాన అండగా ఉండి పోరాటాలు కొనసాగించిందన్నారు. వంద సంవత్సరాల గల పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ ఎంతో ఘనత దక్కించుకుందన్నారు. 30వ తారీకున చీరాలలో శతజయంతి ఉత్సవాలు జరుగునున్నాయని ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రానున్నరన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు, నిరుద్యోగులు, కర్ష కార్మికుల సమస్యల పరిష్కారాల కొరకై ఎలా ముందుకు సాగాలన్న దానిపై ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. ఈ శత జయంతి ఉత్సవాలకు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ ప్రకాష్, వేటపాలెం మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, సిపిఐ నాయకులు పున్నయ్య ,శివయ్య, దుర్గాప్రసాద్, అక్కల నాగమణి ,యానాదమ్మ, రామేశ్వరం కుమారి, చింత శ్యామల పాల్గొన్నారు.

## దలేవాల్ వైద్యానికి నిరాకరిస్తున్న రైతులపై సుప్రీంకోర్టు ఆగ్రహం



ఢిల్లీ: రైతులు పండించిన పంటకు మద్దతు ధర (ఎంఎస్‌పి) చట్టబద్ధహామీ కల్పించాలని గత కొన్నిరోజులుగా పంజాబ్, హర్యానా రైతులు ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని రైతు నేత జగ్జీత్ సింగ్ నవంబర్ 26 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. దీంతో దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. రైతు నేతలు దల్లేవాల్‌కు వైద్యాన్ని అందించడానికి నిరాకరిస్తున్నారు. ఈ విషయంపై తాజాగా సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలు చేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శనివారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించకుండా రైతు నేతలు అడ్డుకుంటున్నారని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో కోర్టు ఆ రైతు నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దలేవాల్ క్షేమం కోరేవారే అయితే.. ఆవిధంగా ప్రవర్తించరని సుప్రీం వ్యాఖ్యానించింది. దలేవాల్ ఆరోగ్య పరిస్థితిపై రైతు నేతలతో మాట్లాడి తక్షణమే ఆయనను ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలంటూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది.

## తీవ్రాదుల చర్యను ఖండించిన మణిపూర్ సిఎం




మణిపూర్ : శుక్రవారం మణిపూర్‌లో థమ్నపోక్పి, సనాసబి ప్రాంతాల్లో తీవ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బీరెన్‌సింగ్ శనివారం తీవ్రంగా ఖండించారు. 'ఇంఫాల్ తూర్పులోని సనాసబి, థమ్నాపోక్పి ప్రాంతాల్లో కుకి తీవ్రవాదులు జరిపిన కాల్పుల వల్ల పౌరులకు, భద్రతా సిబ్బందితో సహా నలుగురికి గాయాలయ్యాయి. అమాయక పౌరులపైనా దాడి చేయడం తీవ్రవాదులది పిరికిపంద చర్య. వారు పౌరులపైనే కాదు.. శాంతి, సామరస్యాలపైనా దాడి చేయడమే. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను' అని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తీవ్రవాదులు కాల్పులకు తెగబడే ప్రాంతాలకు అదనపు భద్రతా బలగాలను తరలించామని ఈ సందర్భంగా సిఎం తెలిపారు. ఇలాంటి సవాళ్ల నేపథ్యంలో శాంతి నెలకొల్పేందుకు, ఐక్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. కాగా, ఈ కాల్పుల్లో గాయాలైన వారికి వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఇలాంటి సవాళ్లను ఎదుర్కొనే సమయంలో.. కేంద్ర బలగాలు, పోలీసుల మధ్య సరైన అవగాహన, సమన్వయం ఉండాలని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కాంగ్‌పోక్పి జిల్లా చుట్టుపక్కల కొండల నుండి ఇంఫాల్ తూర్పు జిల్లాలోని థమ్నాపోక్పివైపు తీవ్రవాదులు జరిపిన కాల్పులో ఒక వృద్ధురాలు గాయపడ్డారు. ఆమెను చికిత్స కోసం యైంగాంగ్‌పోక్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. ఇక శుక్రవారం తెల్లవారుజామున సనాసాబిలో జరిపిన కాల్పుల్లో భద్రతా సిబ్బంది సహా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. థమ్నాపోక్పి గ్రామంలో జరిపిన ఈ కాల్పుల్లో ఎల్ కబిచంద్ర అనే ఓ ప్రయివేటు టీవీ ఛానెల్‌కు చెందిన వీడియో జర్నలిస్టు కూడా గాయపడ్డారు. కబిచంద్రకి ఎడమ తొడపై బుల్లెట్ గాయాలయ్యాయి. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు కాంపిటీషన్ పోటీలు..




పొన్నూరు డిసెంబర్ 28 జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శనివారం విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి దేవి అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులకు డిక్టేషన్, మెమరీ గేమ్, సైట్ వర్డ్స్ ,నెంబర్స్ , సే ద సౌండ్స్ పై పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ భార్గవి దేవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో విద్యాసనాభి వృద్ధిని పెంపొందిం చేందుకు ఈ పోటీలు ఉపయుక్తంగా ఉంటాయని ఆమె గెలుపొందిన విద్యార్థులను గుంటూరులో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

## విజయవంతముగా ముగిసిన వర్క్ షాపు



వేటపాలెం డిసెంబర్ 28 (జనం రిపోటర్ ) సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల లో బిగ్ డేటా ఎనలిటిక్స్ను రెండురోజుల వర్క్ షాపును విజయవంతముగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తముగా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిగ్ డేటా ఎనలిటిక్స్ పై రెండు రోజుల వర్క్ షాపును డేటా సైన్స్ విభాగము లో మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాఎం కె. జగదీశ్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపు లో డా? బి. దీవెన రాజు, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎ.ఐ అండ్ డి.యస్, ఐ సి యఫ్ ఐ ఫౌండేషన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ICFAI హైదరాబాద్ పాల్గొన్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ వర్కషాపులో బిగ్ డేటా ఎనలిటిక్స్ను ఎలా ఉపయోగిస్తారో విద్యార్థులకు అవగాహన కల్పించారని తెలిపారు. ఈ వర్క్ షాపులో విద్యార్థులకు బిగ్ డేటా ? ఎనలిటిక్స్ పై అవగాహన కల్పించి హడూప్ పై ప్రయోగాలను నిర్వహించారని డేటా సైన్స్ విభాగాధిపతి డా? కె. సుబ్బారావు పేర్కొన్నారు. విద్యార్థులకు బిగ్ డేటాపై అవగాహన కల్పించి, దానికి సంబంధించిన టూల్స్ను వివరముగా నేర్పి వాటిపై ప్రయోగాలను నిర్వహించినట్లు తెలిపారు. బిగ్ డేటా పై అవగాహన పెంపొందించుకుని నేర్చుకోవటం వలన డెసిషన్ మేకింగ్ను మర్ధవంతముగా నిర్వహించి సరియైన సూచనలను మరియు చర్యలను చేపట్టినట్లైతే కంపెనీలను సమర్ధవంతముగా నిర్వహించ వచ్చునని తెలిపారు తద్వారా వారి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. బి.టెక్ విద్యార్థులు ఈ వర్క్ షాపుకు హాజరవ్వటం ఎంతో ఉపయోగకరమైనదని మరియు వారి ఉద్యోగ అవకాశాలు మెరుగు పడటానికి ఈ వర్క్ షాపు దోహద పడుతుందని డేటా సైన్స్ విభాగాధిప తెలిపారు.

# దేశం మరువలేని దార్శనికుడు



చరిత్ర సృష్టించటం, దాన్ని తిరగరాయటం, వినూత్న ఒరవడికి శ్రీకారం చుట్టడం అందరివల్లా కాదు. ప్రపంచాన కోట్లమందిలో ఒక్కరికి కూడా ఆ అవకాశం అంత సులభంగా దక్కదు. కొన్ని తరాలకు ఒకరైనా అలాంటివారు ఉద్భవిస్తారంటే నమ్మలేం. అలాంటి అరుదైన విశిష్ట వ్యక్తుల్లో గురువారం రాత్రి కన్నుమూసిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరు. పేదింట పదిమంది సంతానంలో ఒకరిగా, కిరోసిన్ లాంతరు దగ్గర చదువుకున్న మన్మోహన్ జీవితంలో అధిరోహించిన శిఖరాలు ఉన్నతమైనవి. 1991లో నాటి ప్రధాని పీవీ నరసింహారావు ఆయనను ఆర్థికమంత్రిగా ప్రకటించినప్పుడు అందరూ విస్తుపోయారు. ఆయనే నమ్మలేదు. అప్పటికే ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో అధ్యాపకుడిగా పనిచేశారు. జెనీవా కేంద్రంగా పనిచేసే స్వతంత్ర ఆర్థిక మేధావుల బృందం సౌత్ కమిషన్‌కు సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా ఉన్నారు. యూజీసీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. రాజకీయాల్లో మనుగడ సాగించటానికి అవసరమైన వాగ్ధాటి, సులభంగా చొచ్చుకుపోయే తత్వంలేని ఒక విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు దేశానికి ఆర్థికమంత్రేమిటని ఆశ్చర్యపోయారు. కానీ అందరూ అనుకున్నట్టు ఆయన సాధారణ వ్యక్తి కాదని త్వరలోనే అర్థమైంది. దేశాన్ని ప్రగతి పట్టాలెక్కించి శరవేగంతో పరుగులెత్తించగల నూతన ఆర్థిక విధానాలను సృజించటంలో అసాధారణ ప్రజ్ఞాపాటవాలు గలవాడని సర్వులూ గ్రహించారు. కేంద్ర ఆర్థికమంత్రిగా 1991లో ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్ స్వతంత్ర భారతంలో ఎన్నడూ ఎరుగనిది. ఫేబియన్ సోషలిజం భావనల ఆధారంగా నెహ్రూ విరచించిన సామ్యవాద ఆర్థిక విధానాల నుంచి లేశమాత్రం వైదొలగినా దేశం అధోగతి పాలవుతుందని అప్పట్లో కాంగ్రెస్ విశ్వసించేది. మరోపక్క రకరకాల నియంత్రణలతో 'లైసెన్స్ రాజ్'గా అపకీర్తి పాలైంది మన వ్యవస్థ. ఎన్నో ఆర్థిక క్లేశాలతో, మరెన్నో ఒడుదొడుకులతో ఉన్న ఆ వ్యవస్థకు తన వినూత్న బడ్జెట్‌తో సంపూర్ణ జవసత్వాలిచ్చినవారు మన్మోహన్. అన్యుల కీర్తిని అపహరించటానికి ససేమిరా ఇష్టపడని పీవీ... ఆర్థిక సంస్కరణల కర్త, కర్మ, క్రియ కూడా ఆయనేనని చాటారు. అందువల్లే సారథిగా పీవీయే ఉన్నా సంస్కరణల ఆద్యుడిగా మన్మోహన్‌నే గుర్తిస్తారు. ఆయన విధానాల పర్యవసానంగా అంతవరకూ నిలువెల్లా ఆవరించిన నిర్ణయ రాహిత్యత కనుమరుగైంది. ఒక్కుమ్మడిగా ప్రైవేటు పెట్టుబడి రెక్కలు విప్పుకుంది. లాభార్జన మాత్రమే ధ్యేయంగా భావించే విదేశీ పెట్టుబడులు వెల్లు వెత్తాయి. పబ్లిక్ రంగ సంస్థలు సైతం పోటీలో దీటుగా నిలిస్తే తప్ప మనుగడ లేదని గ్రహించాయి. 'చరిత్ర అయినా నన్ను దయతో గుర్తుపెట్టుకుంటుందని ఆశిస్తాను' అని ఒక సందర్భంలో అన్నారాయన. తనపై వచ్చిపడుతున్న విమర్శల జడికి ఆ హృదయం ఎంతగా తల్లడిల్లిందో చెప్పే మాట అది. నిజం... ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టినప్పుడైనా, పార్టీలోనూ వెలుపలా వచ్చిన అవాంతరాలను అధిగమించి దృఢంగా అమలు చేసినప్పుడైనా ఆయనకు శాపనార్థాలు ఎదుర య్యాయి. సొంత పార్టీలోనే వ్యతిరేకులు తయారయ్యారు. తొలినాళ్లలోనే ఏదోరకంగా పక్కకు తప్పించాలన్న ప్రయత్నాలూ జరిగాయి. మన రహస్యాలను ఐఎంఎఫ్‌కు చేరేస్తున్నారనీ, ఆ సంస్థ కనుసన్నల్లో విధానాలు రూపొందిస్తున్నారనీ ఎలాంటి ఆధారాలూ లేకుండానే కొందరు వండి వార్చారు. పార్లమెంటులో అలజడి ఖాయమనుకున్నారు. కానీ అప్పటికే మన్మోహన్ నిజాయితీ, నైతిక నిష్ఠ, నిష్కాపట్యత, సచ్ఛీలత అందరికీ అర్థమయ్యాయి గనుక అవన్నీ దూదిపింజె ల్లా తేలిపోయాయి. వాటిని విపక్షం సభలో ప్రస్తావించినా పెద్దగా పట్టుబట్టలేదు. ఆ తర్వాత పీవీ సహచర మంత్రుల్లో కనీసం 20 మందిపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా మన్మోహన్‌ను వేలెత్తిచూపే సాహసం ఎవరూ చేయలేదు. ఆ సుగుణాలే మన్మోహన్‌ను అనంతర కాలంలో ప్రధానిగా ఎంచుకునేందుకు దోహదపడ్డాయి. దేన్నయినా సాధించటంలో ఆయన పట్టుదల ఎంతటిదో చెప్పటానికి అమెరికాతో కుదిరిన అణు ఒప్పందమే ఉదాహరణ. మద్దతునిస్తున్న వామ పక్షాలూ, ఇతర పార్టీలూ ససేమిరా కాదన్నా ఆ ప్రతిపాదనను పార్లమెంటు ముందుంచి ఆమోదింపజేసుకున్న సాహసి ఆయన. మన్మోహన్ అత్యున్నత స్థాయి ఆర్థిక నిపుణుడు కావొచ్చు... ఆ రంగంలో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారం విప్పిచెప్పిన అనేకానేక విశ్లేషణాత్మక గ్రంథాల రచయిత కావొచ్చు. కానీసిద్ధాంత రాద్ధాంతాల్లో కూరుకుపోకుండా కళ్లెదుటి వాస్తవాలను ఆచరణీయ దృక్పథంతో పరిశీలించి సరిగా స్పందించగల విశాల దృక్పథం ఉన్న నాయకుడు. ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో ఉచిత విద్యుత్ ప్రతిపాదన చేసినప్పుడు మొదట్లో దాన్ని ఇష్టపడకున్నా సాగు సంక్షోభాన్ని అధిగమించటానికి అది తోడ్పడిన తీరు గుర్తించాక మన్మోహన్ దాన్ని స్వాగతించిన తీరు మరువలేనిది. ప్రజాజీవన రంగంలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం, విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించే విద్యాహక్కు చట్టం, రెక్కాడితేగానీ డొక్కాడని బడుగుజీవులకు కరువురోజుల్లో పని కల్పన కోసం ఉపాధి హామీ చట్టం వంటివి తీసుకొచ్చి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినా ఏనాడూ ఆయన కీర్తిప్రతిష్ఠలను ఆశించలేదు. తన విధానాలతో దేశాన్ని వైభవోజ్జ్వల శకానికి తీసుకెళ్లినా చివరివరకూ నిగర్వి, వినమ్రుడిగా జీవించిన దార్శనికుడు మన్మోహన్‌ను ఈ దేశం ఎన్నటికీ మరిచిపోదు. ఆ అసాధారణ, అపురూప విజ్ఞాన ఖనికి 'సాక్షి' నివాళులర్పిస్తోంది.

# చితికిపోతున్న సంఘటిత రంగం



నరేంద్ర మోడీ పాలనలో సంఘటిత రంగంలోనూ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. 2014-2024 మధ్యకాలంలో అంటే తొలి పది సంవత్సరాల మోడీ హయాంలో సంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులవి కాంట్రాక్ట్ బతుకులయ్యాయి. ప్రయివేటీకరణ ప్రక్రియ వేగం పుంజుకుంది. వేతనాలు పెరగడం మాట అటుంచి తగ్గిపోయాయి. యూపీఏ ప్రభుత్వ చివరి సంవత్సరం (2014)లో భారతీయుల్లో అత్యంత సంపన్నులైన ఒక శాతం మంది చేతిలో 21.4 ఆదాయం ఉంటే 2022లో అది 22.6 శాతానికి పెరిగింది. నరేంద్ర మోడీ నేతృత్వంలోని పది సంవత్సరాల ఎన్డీఏ పాలనలో వారి సంపద వాటా 30.4 శాతం నుంచి 40.1 శాతానికి పెరిగింది.

న్యూఢిల్లీ : 2014లో దేశ జనాభాలో అత్యంత సంపన్నులైన పది శాతం మంది చేతిలో 56.1 శాతం సంపద ఉంటే 2022లో అది 57.7 శాతానికి పెరిగింది. అదే కాలంలో వారి సంపద వాటా 62.6 శాతం నుంచి 65 శాతానికి పెరిగింది. మోడీ హయాంలో మిగిలిన జనాభాలో ఆదాయం, సంపద ఈ రెండింటి వాటా పడిపోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోని బిలియనీర్లు, మల్టీ బిలియనీర్ల చేతిలోనే దేశ సంపద, ఆదాయం పోగుపడింది. ఇప్పుడు 2014 నుంచి సంఘటిత రంగంలోని కార్మికులు ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక స్థితిగతులను పరిశీలిస్తే

**సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు**

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన ఒప్పందాలపై భారత ప్రభుత్వం 2015 నుండీ సంతకాలు చేస్తూనే ఉంది. దేశంలోనూ, ఇతర దేశాల మధ్య ఆదాయ-సంపద అసమానతలను తగ్గించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ ఒప్పందాలను ఉద్దేశించారు. 2030 నాటికి పేదరికాన్ని తగ్గించడం, ఆకలిని పారద్రోలడం తాజా ఒప్పందాల లక్ష్యం. అయితే వీటిని సాధించాలంటే వేతనాలు, పని పరిస్థితులు, సామాజిక భద్రతకు సంబంధించి కార్మికుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది.

**నయా ఉదారవాద విధానాల ఫలితం**

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి బ్యాంక్ ఖాతాకు రూ.15 లక్షలు బదిలీ చేస్తామని 2014 ఎన్నికలకు ముందు బీజేపీ హామీ ఇచ్చింది. మోడీ పాలనలో తొలి పది సంవత్సరాల కాలంలో ప్రజల ఆదాయాలు చాలా వరకూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా స్థిరంగా ఉన్నాయి. తొలి నాలుగు సంవత్సరాలలో స్వయం ఉపాధి పొందిన వారి నెలసరి ఆదాయం రూ.12,318 నుండి రూ.12,089కి తగ్గింది. దినసరి వేతన కార్మికుల నెలసరి ఆదాయం మాత్రం రూ.6,959 నుండి రూ.7,856కు స్వల్పంగా పెరిగింది. రెగ్యులర్ ఉద్యోగి నెలసరి వేతనం 2017-18లో రూ.19,450 ఉంటే 2021-22లో రూ.19,456 ఉంది. అంటే మూడు సంవత్సరాలలో పెరిగిన సగటు జీతం కేవలం ఆరు రూపాయలు మాత్రమే. పాతిక సంవత్సరాల లోపు వయసున్న విద్యావంతుల్లో నిరుద్యోగ రేట్లు ఆందోళనకరమైన స్థాయిలో ఉన్నాయని స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదిక (ఎస్‌డబ్ల్యూఆర్) తెలిపింది. 2021-22లో నిరుద్యోగ రేటు పట్టభద్రుల్లో 42.3 శాతం, హయ్యర్ సెకండరీ చదివిన వారిలో 21.4 శాతం, సెకండరీ విద్యను అభ్యసించిన వారిలో 18.1 శాతం, ప్రాథమిక, మాధ్యమిక స్థాయి వరకూ చదివిన వారిలో 15 శాతం, అక్షరాస్యులే అయినా ప్రాథమిక విద్యను కూడా పూర్తి చేయని వారిలో 10.6 శాతం, నిరక్షరాస్యుల్లో 13.5 శాతంగా ఉంది. ప్రభుత్వం అనుసరించిన నయా ఉదారవాద విధానాలే ఈ నిరుద్యోగానికి ప్రధాన కారణం.

**ప్రభుత్వ రంగ సంస్థల్లో**

మోడీ హయాంలో ఉపాధి రేటు 42.8 శాతం నుండి 37.4 శాతానికి పడిపోయింది. యువతలో నిరుద్యోగ రేటు 2016-17లో 29 శాతం ఉంటే 2022-23లో 45.4 శాతం ఉంది. మోడీ హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోయాయి. యూపీఏ-2 పాలనలో 2013లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో (సీపీఎస్‌ఈ) 17.3 లక్షలు, 2014లో 16.9 లక్షల మంది పని చేస్తే మోడీ పాలనలో ఆ సంఖ్య 2019లో 15.1 లక్షలు, 2020లో 14.7 లక్షలు, 2021లో 13.7 లక్షలకు పడిపోయింది. 2022లో 14.6 లక్షలకు పెరిగినా ఇప్పటికీ కోవిడ్‌కు ముందున్న స్థాయి కంటే తక్కువగానే ఉంది. అదే సమయంలో సీపీఎస్‌ఈలలో కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతోంది. 2013లో 16.8 శాతం, 2014లో 18.3 శాతంగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికులు 2020, 2021, 2022లో వరుసగా 34 శాతం, 35 శాతం, 35.6 శాతానికి పెరిగారు. ప్రభుత్వంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య తొమ్మిదేండ్లలో రెట్టింపు అయింది. సీపీఎస్‌ఈలలో దినసరి వేతన కార్మికుల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. ఈ ధోరణి కార్మికుల కొనుగోలు శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**విద్యా రంగంలో**

ఇక విద్యా రంగంలో పరిస్థితులను పరిశీలిస్తే మోడీ హయాంలో బోధన, బోధనేతర సిబ్బంది సంఖ్య ఎదుగూ బొదుగూ లేకుండా ఉంది. దశాబ్ద కాలంలో బోధనా సిబ్బంది సంఖ్య 2.1 శాతం, బోధనేతర సిబ్బంది సంఖ్య 2.8 శాతం మాత్రమే పెరిగింది. ఉన్నత విద్యలో ప్రయివేటీకరణ ఊపందుకుంటోంది. ప్రయివేటు కళాశాలల సంఖ్య పెరుగుతోంది. అవి విధించే ఫీజులు విద్యార్థులపై పెనుభారం మోపుతున్నాయి. బోధనా సిబ్బందికి తక్కువ జీతాలు అందిస్తూ వారి శ్రమను ప్రయివేటు యాజమాన్యాలు దోచుకుంటున్నాయి.

**పెరుగుతున్న కాంట్రాక్ట్ కార్మికులు**

2014 నుంచి ప్రభుత్వ రంగంలో ఉద్యోగాల పరిస్థితి దారుణంగా ఉంది. ఇది ప్రయివేటు రంగంలో ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపింది. వ్యవస్థీకృత ఉత్పత్తి రంగంలో కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతోంది. 2013లో 104.4 లక్షలుగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య 2023 నాటికి 136.1 లక్షలకు చేరింది. అయినప్పటికీ వారి ఉపాధి పరిస్థితులలో ఎలాంటి మెరుగుదల కన్పించడం లేదు. ఉత్పత్తి రంగంలో 2013లో కాంట్రాక్ట్ కార్మికుల వాటా 6.6 శాతం ఉంటే 2013 నాటికి 33.6 శాతానికి, 2022 నాటికి 40.2 శాతానికి పెరిగింది.

# దా'రుణ' యాప్‌లకు కేంద్రం చెక్

రుణాలు ఇచ్చే యాప్‌ల దారుణాలకు దేశంలో ఎందరో బలవుతున్నారు. ప్లేస్టోర్, యాప్ స్టోర్‌ల జాబితాలో చేరిన రుణయాప్‌ల్లో చట్టబద్ధమైన రుణయాప్‌లతో పాటు మోసాల యాప్‌లు కూడా చేరడంతో వీటి సంగతి తెలియక ఎందరో వీటిని నమ్మి రుణాలు పొందుతున్నారు. ఈ విధంగా రుణయాప్‌లను వినియోగించుకుంటున్నవారు ఆసియా పసిఫిక్ ప్రాంతంలోకెల్లా భారత్‌లోనే అత్యధికంగా ఉన్నారని తెలుస్తోంది.ఈ యాప్‌ల నుంచి అప్పు తీసుకునే వ్యక్తి తాము పెట్టే గడువు లోగా అసలు, వడ్డీలు సహా చెల్లించకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించడం వంటి సమంజసమైన పద్ధతులను ఈ మోసాల యాప్‌లు పాటించవు. వాటి యజమానులెవరో, ఎక్కడ ఉంటారో కూడా తెలీదు.ఈ రుణయాప్ సంస్థలు స్థానికంగా ఉన్న తమ ఏజెంట్ల ద్వారా బ్లాక్‌మెయిల్ చేయించి రుణాలు వసూలు చేసుకునే కర్కశమైన విధానాన్ని పాటిస్తున్నాయి. రుణగ్రహీతల సెల్‌ఫోన్లలోని నంబర్లు ఉన్న వారందరికీ రుణగ్రహీత అప్పు ఎగ్గొట్టాడని ప్రచారం చేస్తుండటం, దీంతో రుణగ్రహీత తన పరువు పోయిందన్న వేదనతో కుంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతుండటం వంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో ఈ దారుణాలు విపరీతంగా సాగుతున్నాయి. 2024 ఫిబ్రవరిలో 20 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థి ఆన్‌లైన్ యాప్ నుంచి రుణం తీసుకుని చెల్లించలేక చివరకు హైదరాబాద్‌లోని తన ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నాడు. అతను చేసిన రుణానికి సంబంధించి తల్లిదండ్రులు రూ. 3 లక్షలు చెల్లించినప్పటికీ యాప్ ఏజెంట్లు అతని పరువు తీసే విధంగా వేధించి, హింసించడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని కిస్మత్‌పూర్‌కు చెందిన 29 ఏళ్ల సునీల్, మెదక్ జిల్లా నర్సాపూర్ వాసి శ్రవణ్ యాదవ్, సిద్దిపేటకు చెందిన మౌనిక రుణయాప్‌ల విషవలయంలో చిక్కుకుని ఆత్మహత్యలు చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 28 ఏళ్ల యువకుడు యాప్ లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులకే బలైపోయాడు. 2020లో లెండింగ్ యాప్ ఉద్యోగుల వేధింపులు వల్లనే తెలంగాణలో ముగ్గురు ఆత్మహత్యలు చేసుకున్నారు. గత మేలో విజయవాడకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి ఎం. వంశీకృష్ణ (22) రుణయాప్ ఏజెంట్ల వేధింపులు భరించలేక కృష్ణానదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలాంటి ప్రాణాంతక దారుణాలపై ఎక్కువగా ఫిర్యాదులు రావడంతో వీటికి అడ్డుకట్ట వేయడానికి కేంద్రం సిద్ధమైంది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రుణయాప్‌లపై ఎప్పటికప్పుడు నిఘా నిర్వహించడానికి, ఈ అనియంత్రిత రుణాలకు (అన్‌రెగ్యులేటెడ్ లోన్లు) చెక్ పెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లును రూపొందించింది. ఈ బిల్లులోని నిబంధనలను అతిక్రమిస్తే భారీ పెనాల్టీతోపాటు 10 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది.

ప్రజా ప్రయోజనాలను రక్షించేందుకు, ఇష్టారీతి రుణ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు అవలంబించాల్సిన విధివిధానాలపై 2021 నవంబర్ నెలలోనే ఆర్‌బిఐ.. 'వర్కింగ్ గ్రూప్ ఆన్ డిజిటల్ లెండింగ్' సమర్పించింది. దీని ప్రకారం తాజా ముసాయిదా బిల్లులోని ప్రతిపాదనలు పొందుపరిచారు. ఈ ప్రతిపాదనల ప్రకారం.. రిజర్వ్‌బ్యాంకు లేదా ఇతర నియంత్రణ సంస్థల అనుమతి లేకుండా లోన్లు ఇచ్చే వ్యక్తులు లేదా సంస్థలపై నిషేధం విధించాలి. రుణాన్ని డిజిటల్ లేదా ఏ రూపంలో అందిస్తున్నా చట్టాల పరిధి లోకి రాని పక్షంలో ఈ చట్టం ఉల్లంఘన కిందికి వస్తుంది. నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కనీసం రెండేళ్లు, ఆపై ఏడేళ్ల వరకు, పెనాల్టీ రూ. 2 లక్షల నుంచి గరిష్ఠంగా రూ. కోటి వరకు ఉంటుంది. చట్టవ్యతిరేక పద్ధతుల్లో రుణగ్రహీతలను వేధించేవారికి లేదా రికవరీ చేసేవారికి కనీసం మూడేళ్ల నుంచి పదేళ్ల పాటు జైలుశిక్ష సహా జరిమానా ఉంటుంది. ఇంకా ఎవరైనా రుణస్వీకర్త ఆస్తులు వేర్వేరు రాష్ట్రాల్లో ఉన్నట్టయితే లేదా ప్రజా ప్రయోజనాలను దెబ్బతీసే స్థాయిలో ఎక్కువ మొత్తం ఉన్నా కూడా అప్పుడు దర్యాప్తును సిబిఐకి బదిలీ చేయొచ్చు. తగిన వివరాలు లేని చాలా రుణయాప్స్ ద్వారా, పెద్ద సంఖ్యలో జనం మోసపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 2022 సెప్టెంబర్ నుంచి 2023 ఆగస్టు మధ్య కాలంలో దాదాపు 2200 కంటే ఎక్కువగా ఉన్న మోసపూరిత లోన్ యాప్స్‌ను గూగుల్ తన ప్లే స్టోర్ నుంచి కూడా తొలగించింది. దీనికి ముందు ప్రభుత్వం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాలు, సోషల్ మీడియా కంపెనీలను అటువంటి ఆర్థిక సేవల ప్రకటనలను మానుకోవాలని కోరుతూ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ క్రమంలోనే ఇప్పుడు తాజా ప్రతిపాదనలతో కేంద్రం కొత్త బిల్లుతో ముందుకు వచ్చింది. బ్యానింగ్ ఆఫ్ అన్‌రెగ్యులేటెడ్ లెండింగ్ యాక్టివిటీస్ (బియుఎల్‌ఎబులా) పేరుతో రూపొందించిన ఈ ముసాయిదా బిల్లుపై 2025 ఫిబ్రవరి 13 నాటికి సూచనలు, అభిప్రాయాలు తెలియజేయాలని ప్రజలను ప్రభుత్వం కోరింది. ఇందులో ఆర్‌బిఐ చట్టం, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, ఎస్‌బిఐ, ఎల్‌ఐసి, ఎన్‌హెచ్‌బి, ఆర్‌ఆర్‌బి, మల్టీస్టేట్ కోఆపరేటివ్ సొసైటీలు, చిట్‌ఫండ్‌లు, స్టేట్ మనీలెండర్స్‌తో సహా రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ ప్రకారం రుణకార్యకలాపాలను నియంత్రించే 20 చట్టాలను ముసాయిదా బిల్లులో పొందుపరచడమైంది. చట్టాల పరిధిలో ఉన్న ఏదైనా నియంత్రిత రుణ కార్యకలాపాలను మినహాయించడానికి నియంత్రణాధికారులతో సంప్రదించి మొదటి షెడ్యూల్‌ను సవరించడానికి కేంద్రానికి అధికారం ఇవ్వాలని ఈ బిల్లు కోరుతోంది.

